# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




2

సజ్జల భార్గవ్ రెడ్డి పై లుకౌట్ నోటీసులు జారీ


సంపుటి:13 | సంచిక:173 | బుధవారం | నవంబర్ 13, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana


# నాలుగో సింహం నలిగిపోతుందా.. నలిపేస్తున్నారా..?

నేటి రాజకీయాలకు సాటిరారెవరు మరి...?
అభిమానంగా పోస్టింగ్ అంతే
స్పీడ్ గా ఊస్టింగ్..
రాజ్యాంగ సూత్రాలు కాగితాలకే...
అమలుకు కాదు..
ఆలస్యం అయితే అధికారి పార్టీకి కోపం..
తొందరపడితే నిందలు పడక తప్పడంలేదు..
ఇంకొంతమంది ఐపీఎస్ ల
అత్యుత్సాహం..
ఆఖరికి అన్నీ అగచాట్లు...అన్నీ విమర్శలు ..
అంతా అయోమయం..జగమంతా
జగన్మాయం..
నిజంగానే పోలీసులు తప్పు చేస్తున్నారా..
తడబాటుకు గురవుతున్నారా..
మరి తొందరపాటు తెలియని
ప్రజలు తోనేనా...
వృత్తి ధర్మం విస్మరించి ప్రవర్తిస్తుంటే...
విమర్శలు కాక విరజాజి పూలు వస్తాయా...
మారాల్సింది నేతలా.. ప్రభుత్వాధినేతలా...
ఇలా పాలకుల తీరు ప్రజలకు
శాపమా వరమా..
ఏది చట్టం...ఎవరికి చుట్టం ..
ఎందుకింత చిట్టా...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

భారత రాజ్యాంగం ఎంత గొప్పది అయినా దానిని అమలు చేసేవాడు మంచివాడైతే మంచి ఫలితాలు చెడ్డవాడైతే చెడు ఫలితాలు వస్తాయని అయితే ఏది కూడా రాజ్యాంగానికి అపాదించడం అంత సమంజసం కాదని రాజ్యాంగ నిర్మాత ఆనాడే చెప్పి యున్నారు.మరి అదే రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తున్నామని చెప్పే ప్రతి వ్యవస్థ లో పనిచేసే వారు ఎందుకు ఇలా అవుతున్నారో అర్థం కావడం లేదు. అసలు రాజ్యాంగమనేది ప్రభుత్వ సంవిధానం. సాధారణంగా వ్రాతపూర్వకంగా వుంటుంది.

ఈ రాజ్యాంగంలో చట్టాలు, ప్రభుత్వాలు నడుచుకునే విధానాలు, ఆదేశిక సూత్రాలు, రాజ్యాంగపర మైన విధులు, విధానాలూ పొందుపరచబడి వుంటాయి. ప్రతి దేశానికి ప్రభుత్వమనేది సర్వసాధారణం. ప్రతి ప్రభుత్వానికి రాజ్యాంగం అనేది అతి ముఖ్యమైంది. ప్రభుత్వం అనేది శరీరమైతే, రాజ్యాంగం అనేది ఆత్మ లాంటిది. ప్రభుత్వాలకు దిశా నిర్దేశాలు చూపించేదే ఈ రాజ్యాంగం. ఇన్ని ప్రమాణికాలు కలిగి రాజ్యాంగ స్ఫూర్తి అని చెప్పే మాటలు రాసుకోవడానికే తప్ప ఆచరణలో కనబడకపోవడం ఆచ్చర్యపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ముఖ్యంగా రాష్ట్ర రాజకీయాల్లో రాను రాను ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం కంటే ఎవరికి వారు వెలిగులు నింపుకొని సంబర పడే పరిస్థితి దాపురిం చింది. స్వాతం త్ర్యము వచ్చిందని వేడుకలు చేసుకోవడం తప్ప నిజమైన స్వేచ్ఛ స్వాతంత్ర్య ము ఇంకా అట్టడుగు వర్గాలకి సిద్దించ లేదని చెప్పాలి.దీనికి తోడు రాజకీయ పార్టీల పోరు ఎక్కువ అవ్వడం మూలాన ప్రజలకు అనువుగా ఉండాల్సిన ఎగ్జిక్యూటివ్ లేజిస్టర్స్, అడ్మినిస్ట్రేషన్ లు సరైన గాడిలో పెట్టేందుకు రాజ్యాంగ అమలు సరిగా లేదన్న వాదన లేకపోలేదు.

మిగతా 2లో



# మీరేం మాట్లాడుతున్నారో నేను గమనిస్తున్నా



## నూతన, రెండోసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు విలువైన సూచనలు చేసిన చంద్రబాబు ఎమ్మెల్యేల్లో సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందని వెల్లడి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- అసెంబ్లీ సమావేశాలకు విరామం కావడంతో ఎమ్మెల్యేలకు బడ్జెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎమ్మెల్యేల శిక్షణ తరగతులకు సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పార్లమెంటరీ రీసెర్చ్ స్టడీస్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తన రాజకీయ జీవితంలోని అనుభవాలను ఎమ్మెల్యేలతో పంచుకున్నారు. రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడం, విలువలకు కట్టుబడి ఉండడం, ప్రజా ఉపయోగ రాజకీయాలు చేయడం వంటి అంశాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు రాష్ట్ర సంపదగా తయారు కావాలని అభిలషించారు. ప్రజా సమస్యల వేదికగా అసెంబ్లీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న శాసనసభ్యులందరిలో నేనే సీనియర్.

మిగతా 2లో



## ఆరు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించిన ప్రభుత్వం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ లో వివిధ కార్పొరేషన్లకు కూటమి ప్రభుత్వం డైరెక్టర్లను నియమించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే తొలి విడుత నామినేటేడ్ పోస్టులను భర్తీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇటీవలే రెండో విడుత నామినేటేడ్ పోస్టులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది.ఇదిలా ఉండగా.. తాజాగా ఆరు కార్పొరేషన్ లకు డైరెక్టర్లను నియమించారు. కురుబ, కళింగ, వన్యకుల, ఆర్యవైశ్య, శెట్టి బలిజ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్లకు ప్రభుత్వం డైరెక్టర్లను నియమించింది. ప్రతీ కార్పొరేషన్ లో ఇద్దరూ జనసేన, ఒక బీజేపీ నేతకు డైరెక్టర్ గా అవకాశం కల్పించింది. కార్పొరేషన్లు 15 మంది డైరెక్టర్ల చొప్పున మొత్తం 90 మందిని నియమిస్తూ ప్రకటన విడుదల చేసింది.

# మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నెల 20న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ ప్రచారాన్ని ఉద్ధృతం చేశాయి. ఈ క్రమంలోనే బీజేపీ అధిష్ఠానం మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించింది. తెలుగు వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ తో ప్రచారం చేయించనుంది. ఈ నెల 16, 17 తేదీల్లో పవన్ కళ్యాణ్ మహారాష్ట్రలో వివిధ ప్రాంతాల్లో బీజేపీ కోసం ప్రచారం చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన విషయం తెలిసిందే. ఎన్డీయే కూటమిలో భాగమైన జనసేన.. ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి సహకరించనుంది. రెండు రోజుల పాటు ప్రచారం చేసేందుకు పవన్ కళ్యాణ్ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇందుకోసం బీజేపీ సీనియర్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# రిలయన్స్ తో ఒప్పందం కోసం లోకేష్ బాగా పనిచేశారు : చంద్రబాబు

2



## 30 రోజుల్లోనే రిలయన్స్ తో ఒప్పందం కుదరడం చారిత్రాత్మకం

-మంత్రి నారా లోకేశ్

# 'ఉన్నతి' నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీ కుటుం బాల్లో అర్హత కలిగిన యువతి, యువకులు నైపుణ్యాలు పొంది, జీవనోపాధిని మెరుగుపర్చుకుని తద్వారా జీవన ప్రమాణాలను పెంచుకోవడానికి "ఉన్నతి" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఉన్నతి కార్యక్రమం కింద ఉచితంగా ఇచ్చే శిక్షణలకు సంబంధించి ఉపాధి హామీ కూలీ కుటుంబాలకు అవగాహన కల్పించి వారిని నైపుణ్యవంతులుగా చేసే బాధ్యత గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది తీసుకోవాలని, శిక్షణా కాలంలో వయోజనులకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నిర్దేశించిన రోజు కూలీ రూ.300/- చొప్పున 90 రోజులకు గానూ రూ.27,000/- లభిస్తుందని ఈ అవకాశాన్ని వయోజనులందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## ఎమ్మెల్యే అంటే అర్థం ఏంటో చెప్పిన వైఎస్ షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఎమ్మెల్యే అంటే మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అని అర్థం అంటూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. తాజాగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత జగన్ తో పాటు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకపోవడం పై ఆమె మండిపడ్డారు. ప్రజల ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకపోతే వారికి వెన్ను పోటు పొడవడం కాదా..? అని ప్రశ్నించారు. మేము ఓడిపోతే అసెంబ్లీకి పోమని ముందే ప్రజలకు చెప్పారా..? అని ఆమె నిలదీశారు.అసెంబ్లీకి వెళ్లకపోతే వాట్ ఆర్ యూ..? ఆలోచన అయినా ఉండనవసరం లేదా..? ప్రజలు మీకు ఓట్లు వేసి గెలిపించారు. అలాంటి అప్పుడు అసెంబ్లీకి వెళ్లను అంటే.. మీరు ప్రజలకు వెన్ను పోటు పొడచడం కాదా..? అన్నారు. మిమ్మల్ని గెలిపిస్తే.. వాళ్లను అసెంబ్లీలో మీరు రిప్రజెంట్ చేస్తారని ప్రజలు అనుకున్నారు. కానీ అలాంటి అప్పుడు మీరు అసెంబ్లీకి వెళ్లకపోతే మీరు ప్రజలను మోసం చేసినట్టు కాదా..? అని ప్రశ్నించారు.

# నాలుగో సింహం నలిగిపోతుందా..నలిపేస్తున్నారా..?

మొదటిపేజీ తరువాయి

ఇక అసలు విషయం కొస్తే టోపీ మీద ఉన్న మూడు సింహాలు చట్టానికి ధర్మానికి న్యాయానికి ప్రతిరూపం అయితే కనిపించని నాలుగో సింహం పోలీస్ అన్న సాయి కుమార్ డైలాగ్ సినిమా హిట్ కోసం బాగుందే తప్ప నవ్యాంధ్రప్రదేశ్ లో నాలుగో సింహం నవ్వుల పాలవుతున్న సంఘటన లు చోటుచేసుకుంతున్నాయి. అందుకు కారణాలు లేకపోలేదు.రాష్ట్ర విభజన తరువాత చోటు చేసుకుంటున్న పరిణామాలు చూస్తుంటే నాలుగో సింహాన్ని నలిపేస్తున్నారా లేక కావాలనే అలా చేస్తున్నారా అన్నది అర్థం కాని పరిస్థితి నెలకొంది. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పాల్గొనడం ప్రజలు ఇచ్చే తీర్పుతో అధికారాన్ని చేపట్టడం మామూలే. అధికారం చేపట్టిన తరువాత ఆయా ప్రభుత్వాలకు అనుకూలంగా ఉన్న అధికారులను తమ కు అనుకూలంగా ఉన్న చోట పోస్టింగ్ ఇవ్వడం పరిపాటి గా వస్తున్న ఆచారమే. ఈ ఆచారం అనాధిగా ఉన్నా నేడు మితిమీరిన స్వామి భక్తి ఎక్కువ అవ్వడం ఇటు ప్రజలకు అటు అధికార వ్యవస్థ కు ఆగచాట్లు తెచ్చిపెడుతోంది. గతంతో పోలిస్తే ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు కొంతమంది లో అహంకారం కూడా పెరిగి ఆ అహంకారం తో అందుబాటులో ఉన్న సామాజిక పరిజ్ఞానాన్ని మానవ మనుగడ కంటే మానవ తప్పిదాల వైపు ఎక్కువగా ప్రభావితం చూపుతున్నాయి.

దీనికి స్వార్థం మితిమీరిన ఆశ ఎక్కువ అవ్వడం చట్టాన్ని లెక్కచేయకుండా ఆర్థిక ప్రయోజనాల ను ఆశించి అధినేతలు ఒకటి చెబితే అధికారులు వంద తప్పులు చేసే స్థాయికి దిగజారి పోయారు. దేశంలో కానీ రాష్ట్రంలో ఎన్నో కేసులు చూస్తే మొదట్లో అమ్మో అనిపించినంత ఆ తరువాత అబ్బే అనిపించే స్థాయికి వచ్చి అవన్నీ తప్పుడు కేసులని కొట్టేసి పరిస్థితి ఏర్పడింది.వైఎస్సార్ హయాంలో పనిచేసిన ఐఎఎస్ లు జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చి చివరికి కడిగిన ముత్యం లా బైటికి వచ్చారు. అదే విదంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను నాడు జైలుకు పంపించారు ఆ కేసుల్లో ఆయన్ను నిర్దోషిగా తేల్చిచెప్పింది అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు.ఇలా ఎన్నో కేసులు రాజకీయ వైరుధ్యాల కోసం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న లోపాలను చూసుకుని అభాసుపాలు చేయడం నాలుగో సింహానికి నేతితో పెట్టిన విద్య లాగా తయారయినదని చెప్పక తప్పడం లేదు.నిన్న మొన్న ముంబయి నటి కాదంబరి కథ అలానే అప్పటి ప్రభుత్వం దోషి అంటే ఇప్పటి ప్రభుత్వం నిర్దోషి అని ఇంకొంత మందిని అరెస్ట్ చేసి వైసీపీ పార్టీకి అంతకట్టింది. ఆ కేసులో దేశంలో అత్యున్నత స్థాయి ఉన్న ఐపిఎస్ లు అభాసుపాలు అయ్యి సస్పెన్షన్ కు గురికావడం జరిగింది. అదే అయేషా మీరా కేసు ,కోడి కత్తి కేసు లు ఇలా అనాధిగా అర్థం కాని స్థితిలో ఉన్నాయి. ఇవన్నీ కేవలం పోలీసుల వైఫల్యం ,కొంతమంది పోలీసుల అసమర్థ విధానాలతో జరిగుతున్నాయని ప్రజల్లో బలమైన వాదన వినిపిస్తోంది. నిన్న మొన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలీసుల తీరుపై పెదవి విరిచారు.కూటమి ప్రభుత్వం లో ఉన్న కీలక నేత కూడా నాలుగో సింహం పై నడివీదిలో అసహనం వ్యక్తం చేశారు. ఇదంతా పోలీసుల వైఫల్యం కాక ఇంకేదయిన అని చెప్పాల అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. నచ్చిన పని చేస్తే అధికార పార్టీ అబ్బా అంటుంటే అవతలి పార్టీ వారు అబ్బే అంటున్నారు. నిజంగా వృత్తికి న్యాయం చేస్తే ఇన్ని విమర్శలు ఎందుకు వస్తాయనేది డాలర్ల ప్రశ్న. ఒక పేదవాడికి న్యాయం అందించడం లో అలసత్వం వహించే వారికీ ఇలానే జరగాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికయిన ప్రభుత్వ పెద్దలు ఆలోచించి న్యామన్నది నడివీధిలో అంగడి సరుకుగా చేసే విధానానికి స్వస్తిపలికి అసలైన ప్రజాస్వామ్య వ్యవస్థ ను అందరికి అందుబాటులో ఉంచాలని కోరుకుంటున్నారు సామాన్య ప్రజలు.

# 'ఉన్నతి' నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

గడిచిన ఆర్థిక సంవత్సరాల్లో 100 రోజుల పని పూర్తి చేసిన కుటుంబాలకు చెందిన వయోజనులు శిక్షణకు అర్హులు. ఉన్నతి సర్వే మొబైల్ యాప్ లో పొందుపరచిన 100 రోజులు పూర్తిచేసిన కుటుంబాలకు చెందిన వయోజనులు ఆశక్తి కనపర్చిన శిక్షణ వివరాలను ఎఫ్.ఎ, టిఎలు సేకరిస్తారు. అనంతరం వారు ఎంచుకున్న వివిధ కోర్సుల్లో సీడాప్- దీన్ దయాల్ ఉపాధ్యాయ్ గ్రామీణ్ కౌశల్య యోజన కేంద్రాల్లో శిక్షణ ఇస్తారు. సంబంధిత జిల్లాకు చెందిన, ఉపాధి హామీ పథకంలో 2019-20 నుంచి ఇప్పటివరకు ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల వయోజనులు, 18-45 సంవత్సరాల మధ్య వయస్కులై పదో తరగతి పాస్ లేదా డిగ్రీ ఫెయిల్ అయిన వారు ఈ శిక్షణకు అర్హులు. ఈ శిక్షణ కాల పరిమితి 90 – 120 రోజులు ఉంటుంది. కోర్సుకి అవసరమైన లెర్నింగ్ మెటీరియల్, రెండు జతల యూనిఫారం, స్త్రీ పురుషులకు వేర్వేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పిస్తారు. శిక్షణ సమయంలో వ్యక్తిగత ట్యాబ్ ఉపయోగించుకునే సౌకర్యం, హైస్పీడ్ ఇంటర్నెట్ ఐటి ల్యాబ్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. శిక్షణ అనంతరం ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సర్టిఫికేట్,ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగం కల్పిస్తారు. శిక్షణలో భాగంగా మార్కెటింగ్, ఎలక్ట్రికల్ అసెంబ్లింగ్, పిసిబి ఆపరేటర్, ఏరోస్పేస్ & ఏవియేషన్, వ్యవసాయం, దుస్తుల తయారీ, హోమ్ ఫర్నిషింగ్, ఆటోమోటివ్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఇన్సూరెన్స్ సేవలు, బ్యూటీషియన్ కోర్సులు వంటి 31 రంగాల్లో 215 కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తారు. కూలీ కుటుంబాలు దీర్ఘకాలం ఉపాధి హామీ పథకంపైనే ఆధార పడకుండా నైపుణ్యం కల్గిన వృత్తుల్లోకి ప్రవేశించి అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళాలని, అందుకు ఉన్నతి శిక్షణా కార్యక్రమాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఇటు కూలీ కుటుంబాలు అటు ఉపాధి హామీ సిబ్బందిని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కోరారు.

## మీరేం మాట్లాడుతున్నారో నేను గమనిస్తున్నా

మొదటిపేజీ తరువాయి

ప్రతి రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటాను. అసెంబ్లీ సమావేశాలను ప్రతి ఎమ్మెల్యే సీరియస్ గా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు.

ఇక, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... ప్రశ్నోత్తరాలు, జీరో అవర్, స్వల్పకాలిక చర్చలు తదితర అంశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రశ్నోత్తరాల్లో అవకాశం రాకపోతే... లఘు చర్చలు, జీరో అవర్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయత్నించడం ద్వారా నియోజకవర్గ సమస్యలకు పరిష్కారం చూపొచ్చని అన్నారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యే అసెంబ్లీ నియమనిబంధనలు తెలుసుకోవాలని అయ్యన్న స్పష్టం చేశారు.

చంద్రబాబు వ్యాఖ్యల హైలైట్స్...

బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలి... మీకు వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోండి.

ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలి.

పబ్లిక్ గవర్నెన్స్ లో ఎమ్మెల్యేలనూ భాగస్వామలను చేస్తాం.

ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారు... నమ్మకం పెట్టుకున్నారు. ప్రజల నమ్మకం మేరకు వారి సమస్యలపై సభలో చర్చించాలి. అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలి

నేను 1978లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచాను... 1980లో మంత్రి అయ్యాను. ఇప్పటికి 9 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను... 4 సార్లు సీఎం అయ్యాను. వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుంది.

మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. చాలామంది కొత్త వ్యక్తులు ఎమ్మెల్యేలుగా వచ్చారు.

టీడీపీ నుండి 61 మంది, జనసేన నుండి 15 మంది, బీజేపీ నుండి నలుగురు, వైసీపీ నుండి నలుగురు ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు.

మొత్తం 84 మంది కొత్తవారు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండో సారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు 30 మంది టీడీపీ నుంచి ఉన్నారు.

ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసెడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్ లో వచ్చేవి. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అయ్యే దాకా టెక్నాలజీ వచ్చింది.

ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్ళం సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తాం. ఈ పాలసీలు ప్రజా జీవితంలో మార్పులు తెస్తాయి.

గతంలో కొందరు ఎమ్మెల్యేలను విదేశాలకు పంపి ఆయా దేశాలు సాధించే ఫాస్ట్ గ్రోత్ రేట్ గురించి స్టడీ చేయించాం.

మనం తెచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయి.గతంలో ఒక సబ్జెక్టుపై ఎంత సమయమైనా చర్చించేవాళ్లం. రానురాను ఎమ్మెల్యేలకు సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోంది. ఇది మంచిది కాదు. నిరంతరం నేర్చుకోవాలి. తెలుసుకోవాలి.

మీలో ఇప్పుడు ఎవరు ఏ సబ్జెక్టు మాట్లాడుతున్నారో నేను కూడా నోట్ చేసుకుంటున్నా.

శాఖల్లో ఏం జరుగుతుందో మీకు అవగాహన లేకపోతే నియోజకవర్గానికి ఏం అవసరమో మీకు తెలియదు.

బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం. అసెంబ్లీలో నాడు ఎన్టీఆర్, సుందరయ్య ఏం మాట్లాడారో ఇప్పుడు పుస్తకాల రూపంలో వస్తున్నాయి.

కేంద్రం కూడా ఎంపీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ లు పెడుతోంది. మీ నాలెడ్జ్, వినూత్న ఆలోచనలను సభలో పంచుకుంటే తప్పకుండా వినియోగించుకుంటాం.

కేంద్ర బడ్జెట్ లో కూడా ఏ విధమైన నిధుల కేటాయింపులు ఉన్నాయో స్టడీ చేసుకుంటే మీకు ఉపయోగపడుతుంది.

పని చేయాలన్న ఆసక్తి మీలో ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. మీరంతా ఆదర్శవంతమైన ఎమ్మెల్యేలుగా ఉండాలి.

సభలో ప్రతిపక్షం లేదు కదా మనకేముంది అని అనుకోవద్దు. వాళ్లకు బాధ్యత లేదు... కానీ మనకు ఉంది. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం.

ప్రజలకు ఏం అవసరమో... ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక. అసెంబ్లీకి మేము పంపిన ప్రతినిధి మా కోసం ఏం మాట్లాడుతున్నారని ప్రజలు ఎప్పుడూ గమనిస్తారు

సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో స్వాగతించరు. గతంలో అదే జరిగింది

విజన్-2047పై మీ అందరి అభిప్రాయాలు తెలియజేయండి. మంచి చర్చ, సమస్యల పరిష్కారానికి శాసన సభ, శాసన మండలి ఇకపై వేదికగా నిలవాలి.

# 30 రోజుల్లోనే రిలయన్స్ తో ఒప్పందం కుదరడం చారిత్రాత్మకం: మంత్రి నారా లోకేశ్

-ప్రభుత్వం, రిలయన్స్ ఎనర్జీ మధ్య కుదిరిన ఒప్పందం

-బయో ఇంధన ప్రాజెక్టులో రూ.65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ సిద్ధం

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు రిలయన్స్ పెట్టుబడులే నిదర్శనమని వ్యాఖ్యలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పారిశ్రామిక రంగంలో కీలక ముందడుగు పడింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో బయో ఇంధన ప్రాజెక్టుకు సంబంధించి రిలయన్స్ ప్రతినిధులు, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారుల నడుమ అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఐదు నెలల్లోనే రిలయన్స్ ఎనర్జీ సంస్థ బయో ఇంధన ప్రాజెక్టులో రూ.65 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. తాను ముంబాయిలో రిలయన్స్ చైర్మన్ ముఖేశ్ అంబానీ, రిలయన్స్ ఎనర్జీ అధినేత అనంత్ అంబానీతో చర్చలు జరిపిన 30 రోజుల్లోనే ఒప్పందం కుదరడం చారిత్రాత్మక ఘట్టమని సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అమలవుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలకు ఈ ఒప్పందం ఊతమిస్తుందని చెప్పారు. ఇప్పటివరకు యూపీలోని బారాబంకీ బయోఫ్యూయల్ ప్రాజెక్టు వేగవంతంగా అమలైందని, రాష్ట్రంలో రిలయన్స్ ఏర్పాటు చేయబోయే ప్రాజెక్టు ఆ రికార్డును బద్దలు కొడుతుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 28న ప్రకాశం జిల్లా కనిగిరిలో తొలి బయో ఇంధన ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుగుతుందని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 500 ప్లాంట్ల ఏర్పాటు పూర్తిచేస్తారని చెప్పారు. తొలిదశ ప్రాజెక్టు వచ్చే ఏడాది డిసెంబర్ 28 నాటికి (ఏడాదిలో) పూర్తిచేస్తామని రిలయన్స్ ఎనర్జీ ఏపీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. మంత్రి లోకేశ్ స్పందిస్తూ... రిలయన్స్ బయో ఇంధన ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.రిలయన్స్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ఏపీ ప్రజలతోపాటు పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న తమ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు అవుతున్నందుకు రిలయన్స్ అధినేతలు ముఖేశ్ అంబానీ, అనంత్ అంబానీలకు మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రిలయన్స్ తో ఒప్పందం కోసం లోకేష్ బాగా పనిచేశారు : చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రిలయన్స్ తో ఎంవోయూ చేసుకున్నాం అని తెలిపిన సీఎం చంద్రబాబు.. ప్రపంచంలో అతి ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే వారు ఇండియా కి చెందిన వారే. వన్ ఫ్యామిలి వన్ ఎంట్రపెన్యూర్ అనేది మా లక్ష్యం అని స్పష్టం చేసారు. మంత్రులు లోకేష్, గొట్టిపాటి రవి, టిజి భరత్ లను ప్రత్యేకంగా అభినందించిన సీఎం చంద్రబాబు.. అతి స్వల్పకాలంలో ఈ ఎంవోయూ కోసం లోకేష్ బాగా పనిచేశారు అని తెలిపారు.

ఇక లోకేష్ కు 20 లక్షల ఉద్యోగాలు టార్గెట్ ఇచ్చినట్లు తెలిపిన సీఎం.. ఆ దిశగా ఆయన ముందుకు వెళుతున్నారు అని అన్నారు.మంత్రి గోట్టిపాటి రవి కూడా ఒప్పందం కార్యరూపం దాల్చడానికి బాగా సహకరించారు. మంత్రి టిజి భరత్ ఉన్నత విద్యావంతుడు చాలా మంచి వర్కు చేస్తున్నారు. ఈ ముగ్గురు చాలా బాగా పనిచేస్తున్నారు. మావైపు ఫుల్ స్వింగ్ లో ఉన్నాం.. అటు రిలయన్స్ కూడా స్పీడ్ గా ఎక్సిక్యూట్ చేస్తారనే పేరు ఉంది. కాబట్టి ఈ ప్రాజెక్టులను 3 సంవత్సరాల్లోనే కార్యరూపం లోకి తీసుకురావాలి అని చంద్రబాబు పేర్కొనారు.

## పోసాని పై పోలీసులకు ఫిర్యాదు చేసిన జనసేన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సినీ రచయిత, నటుడు, దర్శకుడు, నిర్మాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత పోసాని కృష్ణ మురళీ పై విజయవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు జనసేన నేతలు. వైసీపీ హయాంలో పోసాని ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని.. అయితే తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని జనసేన అధినేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయన కుటుంబ సభ్యులను కించపరిచేలా పోసాని మాట్లాడారని మండిపడ్డారు. సోషల్ మీడియా వేదిక గా పోసాని చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గు పడేలా ఉన్నాయన్నారు జనసేన పార్టీ ఆంధ్రజోన్ కన్వీనర్ బాడిత శంకర్.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైసీపీ పంచన చెరి సినీ నటుడు పోసాని కృష్ణ మురళీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు అని ఫైర్ అయ్యారు. ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆయన కుటుంబ సభ్యులను కూడా కించపరిచేలా మాట్లాడారు. సోషల్ మీడియా వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని మండిపడ్డారు.

# సజ్జల భార్గవ్ రెడ్డి పై లుకౌట్ నోటీసులు జారీ

నవంబరు 8న వర్రా, భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు

భార్గవరెడ్డి విదేశాలకు పారిపోతాడన్న అనుమానం

గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి వాంగ్మూలం నేపథ్యంలో, ఏపీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి సజ్జల భార్గవరెడ్డి, వైసీపీ సోషల్ మీడియాలో కీలక వ్యక్తి, జగన్ కు దగ్గరి బంధువు అర్జున్ రెడ్డిల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇటీవలే వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో, సజ్జల భార్గవరెడ్డి విదేశాలకు వెళ్లకుండా అడ్డుకునేందుకు కడప పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. నవంబరు 8వ తేదీన వర్రా రవీంద్రారెడ్డి, సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. వైఎస్సార్ జిల్లాకు చెందిన హరి అనే దళితుడి ఫిర్యాదు ఆధారంగా నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదైంది. సోషల్ మీడియా పోస్టులపై ప్రశ్నించినందుకు తనను కులం పేరుతో దూషించారని హరి తన ఫిర్యాదులో ఆరోపించాడు. గత ప్రభుత్వ హయాంలో చక్రం తిప్పిన సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడైన సజ్జల భార్గవరెడ్డి వైసీపీ సోషల్ మీడియాను నడిపిస్తున్నాడు. జగన్ వ్యతిరేక నేతలపై తప్పుడు పోస్టులు పెట్టడంలో భార్గవరెడ్డే కీలకమని వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టు ద్వారా వెల్లడైంది. భార్గవరెడ్డిపై ఇప్పటికే ఏపీలో పలు కేసులు ఉన్నాయి. ఇప్పుడు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో అతడి చుట్టూ ఉచ్చు మరింతగా బిగుస్తోంది. ఈ నేపథ్యంలోనే, అతడు తప్పించుకుని పోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

# సోషల్ మీడియా, సైబర్ నేరగాళ్లపై ప్రత్యేక నిఘా



ప్రజాభూమి, పలాస

కాశిబుగ్గ పలాస పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి , సి ఐ కొన్ని చట్టాలను అమలు చేసే విషయం లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. డీఎస్పీ మాట్లాడుతూ చట్టాన్ని సక్రమంగా అమలుపరచటానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. సోషల్ మీడియా కమ్యూనికేషన్స్ , మహిళ ల పై రూమర్స్ చేసే వారిపై నిఘా పేట్టి ఉన్నామని వెల్లడించారు అలాగే గంజాయి, లిక్కర్ బహిరంగ ప్రదేశాలలో ఉపయోగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈవ్ టీజింగ్ పేరుతో ఉమెన్స్ ని అసభ్య పదజాలంతో దూషించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పలాస కాశీబుగ్గలో త్రీ రోడ్ జంక్షన్ నుండి బస్టాండ్ ఆవరణలో ట్రాఫిక్ అంతరాయం ఎక్కువ అవుతుందని దానిపైన నిఘా పెట్టామని చెప్పారు ప్రస్తుతం డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎక్కువ యాక్సిడెంట్స్ అవుతున్నాయని ప్రజలు చనిపోతున్నారని అన్నారు.డాన్స్ బేబీ డాన్స్ చాలా విలేజ్లలో పెడుతున్నారని అలాంటివారిని క్షమించమని వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటానని చెప్పారు ప్రాసిక్యూషన్ వ్యభిచార గృహాలు ను నడుపుతున్న వారి పై కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కాపు వన సమారాధన కి ఎమ్మెల్యే జ్యోతుల కి ఆహ్వానం

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ టిటిడి పాలకమండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు మండల కేంద్రమైన జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం కార్తీక వన సమారాధన కి ఆహ్వానించారు. ఈనెల 17వ తేదీన గోకవరం రోడ్లో ఉన్న కాపు కళ్యాణ మండపం వద్ద జరుగు వన సమారాధన కి ఎమ్మెల్యే ఆహ్వానించినట్లు కాపు సంక్షేమ సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా కాపు సోదరులు హాజరు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో తోలేటి సూర్యనారాయణ , మారిశెట్టి రాధా , నేదురి గణేష్ , రాయి సాయి తదితరులు ఉన్నారు.

## విజయవంతంగా ముగిసిన12వ జె.ఎన్.టి.యు.కె సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ఛాంపియన్ షిప్పోటీలు

### - ఓవర్ ఆల్ ఛాంపియన్ గా నిలిచిన ఆదిత్య

ప్రజా భూమి గండేపల్లి.




గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ ప్రాంగణంలో కాకినాడ జె,.ఎన్.టి.యు.కె సెంట్రల్ జోన్ పరిధిలోని కళాశాలల "అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ - 2024" పోటీలు విజయవంతంగా ముగిశాయి. పురుషుల విభాగంలో ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల,మహిళల విభాగంలో ఎస్.ఆర్. గుడ్లవల్లేరు కళాశాల, మెన్ & విమెన్ ఛాంపియన్ గా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.ఎమ్.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగినసమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జె.ఎన్.టి.యు.కె టోర్నమెంట్ పరిశీలకులు అథ్లెటిక్ కోచ్ పి.పి.వి.ప్రసాద్ రెడ్డి,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. రమేష్ లు చేతుల మీదుగా విజేతలకు మెమెంటోలు,ప్రశంసా పత్రాలు అంద జేశారు. డీన్. వి. సత్యనారాయణ,డీన్. ఏ.కె. సుబ్బారావు, పిఈ.టి. అసోసియేషన్ నాయకులు నూకరాజు, ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. రవి పాల్గొన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో వివిధ పోటీలలో పాల్గొనేందుకు జె.ఎన్.టి.యు.కె. సెంట్రల్ జోన్ పరిధిలో గల వివిధ కళాశాలలకు చెందిన 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.ఎమ్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కగా నిర్వహించినందుకు సహకరించిన అడ్మిన్ సిబ్బంది ఫిజికల్ డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పి ఈ.టి.లు వివిధ కళాశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## వరుపుల తమ్మయ్యబాబు ను కలిసిన శంఖవరం ప్రెస్ క్లబ్ సభ్యులు.

ప్రజాభూమి శంఖవరం :




శంఖవరం మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మంగళ వారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేలంగి హరినాథ్ ఆధ్వర్యంలో లింగంపర్తి గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన కేలంగి హరినాథ్ కు తమ్మయ్యబాబు శుభాకాంక్షలు తెలిపారు. కార్యవర్గ సభ్యులను తమ్మయ్యబాబు కు హరినాథ్ పరిచయం చేశారు. తమ్మయ్యబాబు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు లో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యలపై దృష్టి సారించి ప్రభుత్వం కు తెలియపరచాలని జర్నలిస్టులను తమ్మయ్యబాబు కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి, ఇళ్ల స్థలాల మంజూరుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని తమ్మయ్యబాబు అన్నారు.

## 108 మంది మహిళలతో భగవద్గీత పారాయణం

### జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త కొండబాబు

ప్రజా భూమి జగ్గంపేట



పవిత్ర కార్తీక మాసం ఏకాదశి పురస్కరించుకుని జగ్గంపేట శ్రీ రుక్మిణి సమేత రాజగోపాల స్వామి ఆలయంలో యతి రాజమండలి గోస్ట్ జగ్గంపేట శాఖ ఆధ్వర్యంలో 108 మంది మహిళలు భగవద్గీత పారాయణం నిర్వహించారు. ముందుగా జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) మాధురి రత్న ఆండాలు దంపతులచే జ్యోతి ప్రజ్వలన చేసి గీతా పారాయణం ప్రారంభించారు. ఉదయం నుండి భక్తులు ఆలయానికి పోటెత్తి దీపారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని ఏకాదశి పర్వదినం సందర్భంగా 108 మంది మహిళల చే భగవద్గీత పారాయణం నిర్వహించామని అన్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, మానేపల్లి బంగార్రాజు, కొత్త నాగ పండు, ముమ్మిడివరపు సురేష్, బండా రంగ, కొత్త చంద్రిక, బొండా సుభద్ర, మానేపల్లి స్వాతి, ధారా లక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్లో భోజనాలు

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహన

ప్రజా భూమి జగ్గంపేట



నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ గారు హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది. ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 600 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూరపురెడ్డి నరేష్, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, గంధం శ్రీనివాస్,దొడ్డా శ్రీను, మొగిలి గంగాధర్,కాయల మణికంఠ, పాలెం బాబీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలం లేని నిరుపేదలందరూ 18న సచివాలయాల వద్దకు రండి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో జగ్గయ్య చెరువులో మంగళవారం సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు ఆధ్వర్యంలో మున్సిపల్ ఖాళీ స్థలాలు ఆక్రమణ విషయంలో మాట్లాడుతూగత ప్రభుత్వంలో ఇళ్లపట్టాలు ఇచ్చి స్థలం చూపించకుండా లేకుంటే ఇళ్ల స్థలం ఉన్న కట్టుకోలేని నిరుపేదలందరూ అదేవిధంగా ఇల్లు లేని పేదలందరూ ఈ నెల 18న ఆయా వార్డు సచివాలయాల వద్దకు రావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు మంగళవారం ఉదయం పిఠాపురం నియోజకవర్గంలో సిపిఐ



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా జగ్గయ్య చెరువు రథల పేట ఇందిరా నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ప్రజల వద్ద నుండి అర్జీలు వ్రాయడం జరిగింది . మున్సిపల్ కార్మికులు జట్ల కార్మికులు వద్ద నుండి ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు జిల్లా కార్యదర్శి కె బోడకొండ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్లస్థలాలు ఇస్తామని చెప్పారని ఈ నేపథ్యంలో ఇల్లు లేని పేదలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు గత ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చారు కానీ ఇళ్ల స్థలం చూపించలేదని వారందరూ సిపిఐ చేపడుతున్న అర్జీలు స్వీకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మధు బాడుకొండ కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శాఖ రామకృష్ణ రెడ్డి శ్రీనివాసరెడ్డి అప్పారావు సూర్యారావు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు)

### శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేటకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి, కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రభుత్వ నియమించింది. ఆయనకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన గతంలో అన్నవరం దేవస్థానం బోర్డు మెంబర్ గా, అనేక సామాజిక సంస్థలు లైన్స్ క్లబ్బు, వాకర్స్ క్లబ్, వినియోగదారుల ఫోరం ఇలా అనేక సంస్థల్లో గౌరవ సభ్యులుగా పనిచేశారు. ప్రస్తుతం జగంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఆయన ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నన్ను గుర్తించి ఆర్యవైశ్యులకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని నాకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలియజేశారు. ఆయనకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రముఖులు, సామాజిక వక్తలు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, గోడె బాల, మండిగ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధి,సంక్షేమాల వారధి రాష్ట్ర బడ్జెట్

### ప్రజల పూర్తి ఆమోదయోగ్యంగా బడ్జెట్

### సాక్షి రాతలపై నిప్పులు చేరిగిన : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



అభివృద్ధి,సంక్షేమాలకు వారధిగా రాష్ట్ర బడ్జెట్ ఉందని టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు .తెలుగుదేశం,జనసేన, బిజెపికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జగ్గంపేటలో విలేకరుల సమావేశంలో నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు,అలాగే అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని చెప్పారు.గత జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని,వైసీపీ ప్రభుత్వ చేతగాని పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు.గత ప్రభుత్వ వైఫల్యాలతో అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యతా యుతంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సాక్షి పేపర్లో వచ్చిన బడ్జెట్ విశ్లేషణ పై ఎమ్మెల్యే నెహ్రూ నిప్పులు చేరుగుతూ ప్రతి అంశాన్ని విశ్లేషించారు.కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని వారికోసం బడ్జెట్ లో విద్యా,వైద్యానికి పెద్దపీట వేశామని తెలిపారు.2.94 లక్షల కోట్ రూపాయల బడ్జెట్ లో బీసీ లకు,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల మీద దృష్టి సారించిన ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖకు 16 వేల 739 కోట్ల రూపాయలు కేటాయించిందని అలాగే రోడ్ల అభివృద్ధికి 9554 కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు.విద్యా వ్యవస్థలో నూతన మార్పులు తీసుకొచ్చే విధంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసిన కూటమి ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.మహిళా శిశు సంక్షేమం కోసం 4280 కోట్ల,ఎస్సీ ల సంక్షేమం కోసం 18497 కోట్ల రూపాయలు,ఎస్టీ అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు,ఎస్టీ ల అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు బడ్జెట్ లో కేటాయించినట్లు జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. అసెంబ్లీకి వచ్చి బడ్జెట్ పై ప్రశ్నించే దమ్ము జగన్మోహన్ రెడ్డికి లేకే అసెంబ్లీకి రావటం లేదని అనేకమంది ఇద్దరి ముగ్గురితో కూడా అసెంబ్లీలో పోరాడారని 11 మంది ఎమ్మెల్యేలతో ఉన్న జగన్మోహన్ రెడ్డి గెలిచిన ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకుంటూ తమ నియోజకవర్గాల్లో సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించలేని స్థితిలో వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, కొత్త కొండబాబు, దాసరి తమ్మన్న దొర, వేములకొండ జోగారావు, గోడే బాల తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రిపురం గ్రామంలోపొలం పిలుస్తోంది

### క్రాప్ ఇన్సూరెన్స్ గురించి రైతులకు తెలియచేసిన ఏవో అమృత

ప్రజా భూమి కిర్లంపూడి



కాకినాడ జిల్లా కిర్లంపూడి సింహాద్రిపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు మినుములు విబిఎన్ 8 రకంఇవ్వడం జరిగింది. అలాగే రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ గురించి తెలియజేసారు.వరి వేసే రైతులు డిసెంబర్ 31వ తేదీ లోపు క్రాప్ ఇన్సూరెన్స్ ఎకరానికి 630 రూపాయలు కట్టాలని, మినుములు వేసిన రైతులు 300 రూపాయలు,పెసలు వేసిన రైతులు 300 రూపాయలు క్రాప్ ఇన్సూరెన్స్ డిసెంబర్ 15వ తారీకు లోపు కట్టాలని ఏవో జోకా అమృత తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితో పాటు టిడిపి నాయకులు నంది బాలకృష్ణ, కాకిలేటి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పిఎస్



ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలులో మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యక్తిగత కార్యదర్శి మధుసూదన్ పర్యటించారు. పట్టణ శివారులోని ఏలేరు కాల్వకు పడిన గండిని పరిశీలించి తక్షణమే పూడ్చివేత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డ్ ను పరిశీలించి చెత్త డంపు చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలపై అధికారులతో చర్చించారు. పట్టణ పరిధిలో త్రాగునీటి సమస్య అధికంగా ఉండడానికి గల కారణం ఏంటని ప్రభాకర్ ను ప్రశ్నించారు. దీనిపై ఏఈ ప్రభాకర్ వివరణ ఇస్తూ తాటిపర్తి బోర్ వద్ద మూడు మోటార్లకు ఒక మోటార్ మాత్రమే పని చేస్తుందని మిగిలినవి రిపేర్ లో ఉన్నాయని తెలిపారు. అలాగే పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో కూడా సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు. దీనిపై మధుసూదన్ మాట్లాడుతూ తాటిపర్తి బోరు వద్ద మూడు మోటార్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏలేరు కాలువ పంపుసెట్టు వద్ద కూడా పూర్తిస్థాయిలో మోటార్లు ఏర్పాటు చేయాలని ఎ ఇ ని ఆదేశించారు. అలాగే అదనపు సిబ్బంది నియామకానికి చర్యలు చేపడతామని తెలిపారు. మధుసూదన్ వెంట పలువురు అధికారులు ఉన్నారు.

## గొంతిన సురేష్ ఔదార్యంతో జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీలు

### 65 మంది ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీలు



ప్రజా భూమి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,లంపకలోవ సొసైటీ మాజీ అధ్యక్షుడు గొంతిన సురేష్ పోస్టు ఆఫీస్ నందు లభించే బజాజ్ యాక్సిడెంటల్ హెల్త్ ఇన్సూరెన్స్ కు రుసుము చెల్లించి జర్నలిస్టుల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు.సుమారు 65 మంది జర్నలిస్టులకు గొంతిన సురేష్ ఇన్సూరెన్స్ రుసుము చెల్లించారు.ఈ సందర్భంగా గొంతిన సురేష్ మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలని లేవనెత్తి పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తూ,నిత్యం ఎంతో ఒత్తిడి జీవితం అనుభవించి ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ,ప్రజా సమస్యలను,పాలకుల తప్పులను ఎత్తి చూపి సమాజ అభ్యుదయానికి జర్నలిస్టులు చేస్తున్న కృషిఅభినందనీయమని అన్నారు.జర్నలిస్టులకు తన వంతుగా ప్రమాద సమయంలో వారి కుటుంబాలకు భరోసా కల్పించేలా పోస్టల్ ఇన్సూరెన్స్ అందించేందుకు నిర్ణయం తీసుకున్నానని ఆయన తెలిపారు.జర్నలిస్టులకు పోస్టల్ అకౌంట్ తో పాటు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిన గొంతిన సురేష్ కి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పోస్టల్ సిబ్బంది పోస్టల్ ఇన్సూరెన్స్ యొక్క ఉపయోగాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు గంటా మహాలక్ష్మి రావు (చంటిబాబు),మండల టిడిపి పార్టీ అమరాది వెంకటరావు,సీనియర్ నాయకులు యాళ్ల జగదీష్, కొమ్ముల కన్నబాబు,పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
ఏలూరు

## మాల ధరించిన కన్నె స్వాముల 108 కలిశాలతో అభిషేకం

ప్రజాభూమి, జంగారెడ్డిగూడెం



జంగారెడ్డిగూడెం మండలం గురవాయి గూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం పురస్కరించుకొని నేడు బుధవారం రోజున 108 కలశాలతో మాల ధరిం చిన 108 కన్నె స్వాములకు గొప్ప సద వకాశం జంగారెడ్డిగూడెం గంగా నమ్మ గుడి దగ్గర నుండి గురవాయిగూడెం అయ్యప్ప దేవస్థానం వరకు కలశాలతో ఊరేగింపుగా వచ్చి సప్త నది జలాలతో స్వామివారికి అభిషేకం జరుగును జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు . అదే రోజు సాయంత్రం 6 గంటలకు మహాపడి పూజ కార్యక్రమంలో 18 మెట్లు 18 మంది దంపతులకు ఈ పూజ చేసుకునే అవకాశం కమిటీ వారు కల్పించారు. అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గురవాయిగూడెం ఈ కార్యక్రమాల వివరాల కోసం సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్ 6305982909 కోరారు.

## వైన్ షాప్ వద్ద జరిగిన గొడవలో నలుగురు అరెస్టు

ప్రజాభూమి,వేలేరుపాడు



గత నెల 31వ తేదీన వేలేరుపాడు వైన్ షాప్ వద్ద జరిగిన కొట్లాటలు, గొడవలలో ముద్దాయిలను, మంగళ వారం హెడ్ కానిస్టేబుల్ దానియేలు అరెస్టు చేసి జంగారెడ్డిగూడెం కోర్టుకు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో ఉన్నప్పటికీ కొమ్రరాజు రాంబాబు, అత్తిలి వెంకన్న, పంది సాయి గోపి, మడకం ధర్మరాజులను అరెస్టు చేసామని, ఇంకా కొందరు వ్యక్తులు పరారీలో ఉన్నారని,కేసు ఇంకా ధర్యాప్తులో ఉందని హెడ్ కానిస్టేబుల్ దానియెల్ తెలిపారు. వారిని సైతం త్వరలోనే పట్టుకొని రిమాండ్కు తరలించినట్లు ఆయన తెలిపారు.

## జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం వాయిదా

**వొచ్చే సమావేశంలో సమస్యలు పరిష్కారం పై సమగ్ర నివేదిక అంద చెయ్యాలి**
**ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఈ ఈ లు, వ్యవసాయ, పురపాలక, ఆర్డబ్ల్యూఎస్, పరిశ్రమల అధికారులు హాజరు కావాలి**
**- కలెక్టర్ పి ప్రశాంతి**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

సాగు నీటి అవసరాలకి , త్రాగునీటి అవసరాలకు , పరిశ్రమలకు నీటి సరఫరా విధానం మరింత సమర్ధవంతంగా నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆ దిశలో జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశ నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.మంగళవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన తూర్పు గోదావరి జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పి ప్రశాంతి మాట్లాడుతూ, సలహా మండలి సమావేశ నిర్వహణ విషయంలో అసలు దృక్పథం మేర కాకుండా నిర్వహించడం రొటీన్ గా చేపట్టడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పశ్చిమ డెల్టా ప్రాంత డి ఈ గైరాజరుపై కలక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రానున్న సమావేశానికి సమన్వయ శాఖల అధికారులతో పాటు సంబంధిత ఇరిగేషన్ అధికారులు పూర్తి నివేదిక తో హజరు కావాలని పేర్కొన్నారు. సమావేశం హాజరైన సంబంధిత ఇరిగేషన్ అధికారులు కాకుండా వారి దిగువ స్థాయి సిబ్బందిని పంపడం, వారికి నివేదికలు సమర్పించడంలో అవగాహన లేకపోవడం పై కలక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధించిన ఎస్ ఈ లు, ఈ ఈ లు , సమన్వయ శాఖల అధికారులతో తదుపరి సమావేశం నిర్వహించాలన్నారు. తూర్పు ,పశ్చిమ , సెంట్రల్ డెల్టా డేటా వివరాలు పిపిటీ ప్రదర్శన కాకుండా క్షేత్ర స్థాయిలో సమస్యలు, వాటికీ పరిష్కార మార్గాలు తో కూడిన నివేదికలు అందచేయాలని, వాటినీ అధ్యాయనం చేసి, ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అంద చెయ్యడం ఈ స నాఆవేశం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. వలన "కాడా" మాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిధులను మంజూరు చేయడం నీటిపారుదల సామర్థ్యాన్ని మరియు వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి పని చేసేలా సమావేశ నిర్ణయాలు, ప్రతిపాదనలు ఉండాలన్నారు. టీఆర్ 27 కింద తాత్కాలికి పనులు చెప్పడం కంటే శాశ్వత పనులను ప్రతిపాదించి పూర్తి చేయాలన్నారు. సాగునీరు సరఫరా వ్యవసాయానికి అవసరమైన సాగునీరు వివరాలు తెలుసుకోవడం కోసం మండల వ్యవసాయ అధికారులు నుంచీ వివరాలుతో వ్యవసాయ అధికారులు నివేదిక తయారు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలు నీటి సరఫరా, మునిసిపల్ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీటి అవసరాలపై , పరిశ్రమలకు సంబంధించి నీటి అవసరాలు తో కూడిన నివేదికను అందించాలన్నారు. ఎర్ర కాలువ, కొవ్వాడ , చింతలపూడి , తొర్రిగడ్డ, సీతానగరం, ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆయా ప్రాజెక్ట్ పరిధిలో సీజన్ వారీగా సాగు విస్తీర్ణం, సాగు నీరు అందించడంలో సమస్యలు పై నివేదిక తయారు చేసి అందజేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి జి శ్రీనివాసరావు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, వ్యవసాయ అధికారి మాధవరావు, ఈ ఈ కాశీ విశ్వేశ్వరరావు, సిపివో ఎల్. అప్పలకొండ, ఇతర ఇరిగేషన్ అధికారులు డి ఈ లు, ఏ ఈ లు తదితరులు హాజరయ్యారు.

## 18 న మేము వస్తున్నాం 48 వార్డు ప్రజలు

**ముఖ్యమంత్రి గారు మాట నిలబెట్టుకొండి**
**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**
**సాయంత్రం వేళల్లో ప్రజల వద్దకు సీపీఐ**



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఇళ్ల స్థలాల మాకు లేవని అదేవిధంగా గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించ లేదని మేము అందరం ఈ నెల 18 న సీపీఐ ఆధ్వర్యంలో సచివలయాల వద్ద అర్జీల స్వీకరణకు మేము అందరం వస్తామని కాకినాడ 48 వార్డు ప్రజలు తెలిపారు. మంగళవారము సాయత్రం 5 గంటలకు కాకినాడ జనచైతన్య, మధురానగర్ తదితర ప్రాంతాల్లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం అర్జీల స్వీకరించారు. ముందుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కూటమి ఇచ్చిన మనేపేస్తోలో ఇళ్ల లేని పేదలందరికీ పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తారని చెప్పారని అ మాట నిలబెట్టుకోవాలని మధు అన్నారు.సీపీఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కే బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ ప్రభుత్వం జనచైతన్య కాలనీ వాసుల ఇళ్ల పట్టాలు ఇచ్చారని కానీ ఇప్పటికీ స్థలం చూపించలేదని విమర్శించారు 18 న తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి టి అన్నవరం, సీపీఐ నాయకులు సుబ్బారావు జిన్నాటవర్ , అప్పయ్య మంత్ర గురుదేవ్ పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్ ఎస్ తో ఉద్యోగుల నడ్డి విరవకండి

**ప్రశాంతత వాతావరణంలో ఉద్యోగాలు చేయనివ్వండి**
**మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు ఎఫ్ ఆర్ ఎస్ తో జీతాల చెల్లింపు న్యాయమేనా?**
**ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు సున్నం. శ్రీరాములు దొర**



ప్రజా భూమి, వేలేరుపాడు

గత ప్రభుత్వంలో ఏదైతే ఎఫ్ ఆర్ ఎస్ (ఎఫ్ ఆర్ ఎస్) వద్దని ఉద్యోగులు వ్యతిరేకించారో అదే ఎఫ్ ఆర్ ఎస్ నీ ఈ ప్రభుత్వం ఉద్యోగుల మీద బలవంతంగా ప్రయోగిస్తుంది, సమయం పాటించడం లేదని జీతాల మీద కొత విదిస్తుంది ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అనే తేడా లేకుండా జీతాలు కట్ చేస్తున్నారు ఫీల్డ్ వర్క్ సిబ్బందికి ఎఫ్ ఆర్ ఎస్ విధానం కుదరదు అని తెలిసి కూడా బలవంతంగా వాళ్ళ మీద ఎఫ్ ఆర్ ఎస్ హస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు, ఇది ఎంత వరకు సమంజసం అనేది ప్రభుత్వం ఒకసారి ఆలోచనా చెయ్యాలనీ ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు సున్నం. శ్రీరాములు దొర పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మెడికల్ డిపార్ట్మెంట్ ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ అని తెలిసి కూడా ఇలాంటి చర్యలు తీసుకోవాలని ప్రయత్నించడం ఎంత వరకు కరెక్ట్ అనేది ఆలోచించాలని కోరుతున్నారు. అదే కాకుండా మూడు రోజులు లేట్ అటెండెన్స్ పడితే ఒక రోజు సెలవుగా ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదు చేస్తున్నారు కాని వ్యాక్సిన్ వేసేటప్పుడు ఉదయం ఏడు గంటలకు వచ్చి వ్యాక్సిన్ వేస్తున్నారు, జూమ్ మీటింగ్ ఉంది లేదా టార్గెట్ పూర్తి కలేదు అని సమయంతో సంబంధం లేకుండా రాత్రి సమయంలో కూడా ఇంట్లో ఉండి కూడా పని చేస్తున్నారు అత్యవరమైతే కొన్ని కొన్ని సందర్భాలలో ఫీల్డ్ సిబ్బంది పేషెంట్ తో హాస్పిటల్స్ కి వెళు _న్నారు ,మరి ఇలాంటి సందర్భాలను , సమ యాలను ఎందుకు డ్యూటీ చేసినట్టుగా తీసుకోవడం లేదు కేవలం లేట్ ఐతే మాత్రమే ఎందుకు తీసుకుంటున్నారు, అధిక సమయం డ్యూటీ చేసిన సమయాన్ని కూడా లెక్కలోకి తికుకోవాలి కదా అది మాత్రం చేయరు మెడికల్ డిపార్ట్మెంట్ లో అత్యవసరం గా వచ్చినా పేషెంట్లను వారి ప్రాణాలను కాపాడ టానికి ఒక ఉద్యోగి సమయన్ని కేటాయిం చాలా? ఎఫ్ ఆర్ ఎస్ పెట్టడానికి సమయం కేటాయిం చలా? అనేది కూడా ప్రభుత్వ అధికారులు ఒకసారి ఆలోచనా చెయ్యాలనీ కోరుతున్నామని అన్నారు.ఇంకా ఏజెన్సీ ఏరియాలో అయితే టెక్నికల్గా చాలా సమస్యలు ఉన్నాయి ఇలాంటివి అన్ని పక్కన పెట్టీ బలవంతంగా ఉద్యోగుల మీద ఎఫ్ ఆర్ ఎస్ హస్తాన్ని ప్రయోగించి ఉద్యోగుల జీతాలు కట్ చెయ్యడం వారి శ్రమను దోచు కోవడమే అవుతుంది అన్నారు.ఇది సరైనా విధానం కాదు ఉద్యోగుల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని కొరారు .కార్మిక చట్టలా ప్రకారం ఒక ఉద్యోగి 8 గంటలు పని చెయ్యాలి అలా కాకుండా ఇష్టారీతిన పని చేయిస్తున్నారు అన్నారు. మెడికల్ డిపార్ట్మెంట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో పని చేస్తున్న ముగ్గురు స్టాఫ్ నర్సులలో ఒకరు సెలవు పెడితే ఉన్న ఇద్దరు 12 గంటలు పని చేయాల్సి వస్తుంది ఇలా డిపార్టుమెంటు లో ఎన్నో సమస్యలు ఉన్నాయి ఇవన్ని పరిష్కరించకుండా ప్రభుత్వ అధికారులు ముందుకు వెళు _న్నారు ఆయన అన్నారు.అలా కాకుండా ఈ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రైండ్లీ ప్రభుత్వంగా,ఉద్యోగులు ప్రశాంతత వాతావరణంలో ఉద్యోగాలు చేసే విధంగా చూడాలని కోరుతున్నామన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల నుండి ఉద్యోగ సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత మొదలవుతుందని హెచ్చరించారు.

## ఈనెల 13,14,15 తేదీలలో బుట్టాయగూడెంలో సిపిఎం జిల్లా26వ మహాసభలు : కరపత్రాలు విడుదల



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం)పార్టీ ఏలూరు జిల్లా 26వ మహాసభలు డిసెంబర్ 13,14,15తేదీలలో బుట్టాయగూడెం కేంద్రంలో జరుగనున్నాయని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ అన్నారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం సిపిఎం జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సుదీర్ఘ కాలం జరిగిన భూ ఉద్యమ కేంద్రం బుట్టాయగూడెంలో మొదటిసారి ఈ జిల్లా మహాసభలు జరగనున్నయన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన భూ ఉద్యమాల ఫలితంగా వేల ఎకరాల భూమి గిరిజనుల సాగులోకి వచ్చిందని, ఈ భూ ఉద్యమ చరిత్రను ప్రజలందరికి తెలిసేలా ఈ మహాసభలు నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభకు ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి, నరసాపురం మాజీ ఎమ్మెల్యే రుద్రరాజు సత్యనారాయణ రాజు(ఆర్ ఎస్ )ప్రాంగణంలో డిసెంబర్ 13,14,15తేదీలలో జరగనున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పోలవరం నిర్వాసితులకు, గిరిజన సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించక పోవడం బాధాకరం అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పై ఉన్న శ్రర్థ నిర్వాసితులకు పునరావాసం,పరిహారం ఇవ్వడంలో లేదని మండిపడ్డారు. నిర్వాసితులకు పరిహారం ఇవ్వడంతో పాటు, వివాదాలు లేని భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పటికి పోలవరం నిర్వాసితులు, పునరావాసం,మరో వైపు జల్లేరు రిజర్వాయర్ నిర్మాణంతో ఏజెన్సీ భూ భాగం కోల్పోతున్నామని అన్నారు.ఏజెన్సీ భూ సమస్యతో పాటు నిర్వాసితుల సమస్యలు ప్రజానీకం ఎదుర్కొంటున్నా సమస్యలపై మహాసభలో తీర్మానం చేస్తామన్నారు. జిల్లా మహాసభల విజయవంతంకోసం అందరు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు యం నాగమణి, కారం భాస్కర్, కారం ముత్యాలరావు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ప్రజా పోరు పోస్టర్ ఆవిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామం అల్లూరి సీతారామరాజు కాలనీ లోపోస్టర్ ఆవిష్కరణ జరిగింది.సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, కాకినాడ రూరల్ కన్వీనర్ లు మాట్లాడుతూ మోడీ పాలనలో మహిళలు, చిన్నారులపై హత్యాచారాలు పెరుగుతున్నాయని విమర్శించారు. ఈరోజు దేశంలో పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు.నవంబర్ 18వ తేదీ వరకు రూరల్ లో వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకొని కరపత్రాలు పంచుతూ, ప్రభుత్వ విధానాలు తెలియజేస్తూ, ప్రజలు చెప్పేది వింటూ క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారని తెలిపారు. శ్రీకృష్ణ కాలనీలో ప్రజలు గత ప్రభుత్వం కాలంలో పట్టాలు ఇచ్చిన స్థలాలు చూపించలేదని సిపిఎం బృందానికి తెలియజేశారు. 18వ తేదీ న మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, టి.రాజా, సుబ్బారావు, రమేష్, రాజు, రమణి పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుతో కలిసి పనిచేయడం నా అదృష్టం!

**నాయకులను తీర్చిదిద్దే ఫ్యాక్టరీ సీఎం.**
**మీటనొక్కడమే పరిపాలన కాదు.**
**వర్క్ షాప్ లో చాలా విషయాలు నేర్చుకున్నాం.**
**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.**



ప్రజాభూమి, రామచంద్రపురం.

ఆంధ్ర రాష్ట్ర రథసారథి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన మార్క్ ఈబడ్జెట్లో సుస్పష్టంగా కనిపించిందని, కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ చూస్తే ప్రతి ఒక్కరికి ఈవిషయం అవగతం అవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల రెండో రోజైన మంగళవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ లో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2024-25 బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తుందని, అభివృద్ధి, సంక్షేమం కలబోతగా బడ్జెట్ ఉందని అన్నివర్గాల ప్రజలు, అన్నిరంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేశారని సుభాష్ పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సమతుల్యత పాటించడం ద్వారా అన్నివర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి' జై' కొడుతున్నారని, ఇది మంచి శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈబడ్జెట్ రూపకల్పన చేశారని మేధావులు విశ్లేషిస్తున్నారని, సామాన్య, మధ్యతరగతి ప్రజలనుంచి, విద్యావంతుల వరకు బడ్జెట్ కేటాయింపులపై సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవం స్పష్టంగా కనిపిస్తుందని మంత్రి సుభాష్ తెలిపారు. "నాడు ఒక్కో కుటుంబంలో ఒక ఉద్యోగి ఉండాలనే నినాదం నుంచి ఇప్పుడు ఒక్కో కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త" ను తయారు చేయాలనే నినాదం, దృఢ సంకల్పంతో ప్రభుత్వం వడివడి గా ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలజీవన ప్రమాణాలు పెంచేందుకు, అవకాశాల కల్పన, సంపదసృష్టి, మౌలిక సదుపాయాలు, సహజ వనరులు, మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని, ఈవనరులను, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను, అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటే భావితరాలుకు ఒకస్వర్ణయుగమే అని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ చీకటి పాలనను అధిగమించి ప్రగతి పునః ప్రారంభనికి ఇది తొలిమెట్టుగా చెప్పుకోవచ్చు అన్నారు. గత జగన్ ప్రభుత్వం బటన్ నొక్కుడు కార్యక్రమం తప్ప అభివృద్ధి వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. లోప భూయిష్ట ఎక్సైజ్, ఇసుక విధానాలు, సహజ వనరుల దోపిడీ, అరాచక కార్యక్రమాలుతో రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొట్టారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులు దారి మళ్లించి రాష్ట్ర భవిష్యత్తు ఆదాయాన్ని గణనీయంగా తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల నిధులు సైతం దారి మళ్ళించి, ముఖ్యమైన ప్రాజెక్టులు సైతం గాలికి వదిలేసారు అన్నారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల నిధులు దారి మళ్ళించి వారి పురోభివృద్ధికి ఆటంకం తొలగించారన్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్రబాబు నాయుడు హైదరాబాదును తీర్చిదిద్దిన తీరు వర్ణనాతీతంగా మంత్రి అభివర్ణించారు. అంతకుమించి ప్రస్తుతం ఊహకు అందని రీతిలో ఐదు కోట్ల ఆంధ్రుల కలలసౌధం, రాజధాని అమరావతిని తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బడ్జెట్లో అన్నదాతకు అగ్ర తాంబూలం వేసి వ్యవసాయ రంగానికి ఊపిరి పోసారన్నారు. విద్యా, వైద్య రంగాలకు భారీ కేటాయింపులు చేశారన్నారు. అలాగే పరిశ్రమలు, వాణిజ్య రంగానికి రూ. 3,127 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు చెప్పారు. 2024 -25 బడ్జెట్లో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ అమలుకు భారీగా నిధులు కేటాయించడం పట్ల కూటమి ప్రభుత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకం కలిగిందన్నారు. గ్రేట్ విజనరీ, అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు మంత్రివర్గంలో తాను పనిచేయడం ఎంతో ఆత్మసంతృప్తి కలిగిస్తుందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్ది పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. బీసీల అభివృద్ధి, సంక్షేమానికి రూ. 39 వేల కోట్లు కేటాయించి బీసీల పట్ల సీఎం కున్న ప్రేమను చాటి చెప్పారన్నారు. త్వరలోనే బీసీల రక్షణ చట్టం కూడా రూపుదిద్దుకుంటుందన్నారు. రాష్ట్రంలోని బిసి స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో డీఎస్సీ కు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశం కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు అమోఘమని మంత్రి సుభాష్ వ్యాఖ్యానించారులి. లిరానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనయే ధ్యేయంగా సాగుతున్న కృషిలో భాగంగా రూ. 65 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని, టాటా స్టీల్ సంస్థ 1.4 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం కూడా శుభపరిణామం అన్నారు. ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో 40వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు రావటం పట్ల మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రూపకల్పనలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగుతామని, కూటమి ప్రభుత్వంపై ప్రజా దీవెనలు ఇలాగే నిరంతరం కొనసాగించాలని మంత్రి సుభాష్ ప్రజలను కోరారు.

# రోడ్డు భద్రత, సైబర్ మోసాల పట్ల ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

## - టి.రామకృష్ణ ఎస్సై కోటనందూరు

ప్రజా భూమి కోటనందూరు



రోడ్డు భద్రత సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోటనందూరు లో ఎస్సై టి రామకృష్ణ ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్నటువంటి పోస్టింగ్ లకు ప్రతి స్పందించకుండా ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ బండి రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు,ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఓవర్ లోడు లేకుండా ఆటోలు నడపాలని, ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, పోలీసులతో స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని, ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరిగిన పోలీసులకి తెలియపరచాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# స్వయం ఉపాధి కల్పనకు చేయూత

## - వ్యాపారులకు యనమల రాజేష్ భరోసా

ప్రజా భూమి తుని



లైసెన్స్ వ్యాపార వర్గాలకు చేయూత అందిస్తాం..సీనియర్ నేత యనమల రాజేష్ హామీ స్వయం ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ లైసెన్స్ వ్యాపారులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత యనమల రాజేష్ అన్నారు.తొండంగి మండలం గోపాలపట్నం పరిధిలో రైల్వే స్టేషన్ రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శివదుర్గ ట్రేడర్స్ వ్యాపార సంస్థ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాజేష్ హాజరైయ్యారు.శ్రీశివదుర్గ ట్రేడర్స్ వ్యాపార సంస్థను ప్రారంభించిన యనమల రాజేష్ చిన్న మధ్యతరహా వ్యాపారులకు స్వయం ఉపాధి కల్పన ఫథకాల ద్వారా ఊతం అందిస్తామన్నారు ట్రేడర్స్ అధినేత సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు సిద్దా రాంబాబు, ప్రకాష్, వాసు, యనమల గోవిందు, కొయ్య చినబాబు, దూలం మురళి, తలపంటి వరహాల బాబు తదితరులు పాల్గొన్నారు

# రామస్వామికి శుభాకాంక్షలు తెలిపిన జ్యోతుల

ప్రజాభూమి, గొల్లప్రోలు



కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్‌గా నియమితులైన తుమ్మల రామస్వామికి జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పెద్దాపురం లోని జనసేన పార్టీ కార్యాలయంలో రామస్వామిని కలిసి సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 1994 నుండి రాజకీయాల్లో ఉంటూ అంచలంచెలుగా రాజకీయంగా ఎదిగిన వ్యక్తి రామస్వామి అని కొనియాడారు. గత ఎన్నికలలో కాకినాడ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థుల గెలుపుకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా అనేక సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తారని ఆకాంక్షించారు. జ్యోతుల వెంట శాఖ నాగేశ్వరరావు, వెలుగుల సతీష్, కందా శ్రీనివాస్, జ్యోతుల వాసు, మేడిబోయిన శ్రీను తదితరులు ఉన్నారు.

# దుర్గాడలో ప్రారంభమైన సప్తాహ మహోత్సవాలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం లో 26 వ సప్తాహ మహో త్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు ఆలయ సేవా సభ్యులచే జ్యోతి ప్రజ్వలన, చేయించి, మహాగణపతి పూజ, పుణ్యాహవాచన, మండపారాధన, కలశ స్థాపన, పార్వతీ పరమేశ్వరులకు పూజా కార్యక్రమాలు చేసి.. 26వ సప్తాహ భజన కార్యక్రమాలు ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ అలంకరణ చేశారు ఆలయ సేవా సభ్యులుమాట్లాడుతూ భజన కార్యక్రమాలు వారం రోజులు 56 భజన సమాజములతో భజనలు కొనసాగుతాయని అనంతరం అన్న సమారాధన చేస్తామని తెలిపారు.

# కుడా చైర్మన్ తుమ్మల బాబు కు శుభాకాంక్షలు తెలిపిన జ్యోతుల శ్రీనివాసు

ప్రజాభూమి శంఖవరం

కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా)చైర్మన్ గా తుమ్మల బాబును నామినేటెడ్ పదవుల భర్తీ లో కూటమి ప్రభుత్వం నియమించడం పై జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జ్యోతుల శ్రీనివాసు పెద్దాపురం లో తుమ్మల రామస్వామి(బాబు) ను కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ తుమ్మల బాబు జనసేన పార్టీలో పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ గా, జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారని దీనికి తోడు కుడా చైర్మన్ గా నియమితులవ్వడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ పట్ల నిబద్ధత, విధేయత కలిగిన నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని, భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని జ్యోతుల అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల కృష్ణ, వెలుగుల సతీష్, కందా శ్రీనివాసు, కొమ్మూరి కృష్ణ, జ్యోతుల వాసు, గోపి, కాపారపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోపిమూర్తి నామపత్రాలు దాఖలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి రెండవ రోజు పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన బొర్రా గోపిమూర్తి ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావుతో కలిసి మంగళవారం కాకినాడ కలెక్టరేట్లో తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సహ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు గోపి మూర్తి నామినేషన్ దాఖలు చేసేందుకు బాలాజీ చెరువు సెంటర్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీతో వచ్చారు.

# జిల్లాలో నీటి సంఘ ఎన్నికల ప్రక్రియల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి అంశంపై అవగాహన పొందించుకొవాలి

## ప్రభుత్వ యంత్రాంగం ప్రశాంత వాతావరణం లోఎమ్మెల్సీ ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలి. జిల్లా రెవెన్యూ అధికారి జే వెంకట్రావు ఆదేశం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియపై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి అంశం మీద దృష్టి పెట్టి అవగాహన పెంపొం దించుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నిక జరిగేందుకు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. జిల్లాలో నీటి సంఘాల ఎన్ని కల నిర్వహణపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో రెవిన్యూ, ఇరిగేషన్ అధికా రులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి డీఆర్వో జె.వెంక టరావు..కెఎస్ఈజెడ్ ఎస్డీసీ రామలక్ష్మి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణితో కలిసి హాజరై నీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో గోదావరి, ఏలేరు, పుష్కర, పంప, సుబ్బారెడ్డి సాగర్, తాండవ, మైనర్ ఇరిగేషన్ చెరువుల ఆయకట్టు కింద ఉన్న నీటి సంఘాలకు ఎన్నికలకు ఈ నెల 20న ఆయా మండ లాల వారిగా నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుం దన్నారు. ఇప్పటికే ప్రాదేశిక నియోజకవర్గం వారిగా రైతులు ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. ఈ ఓటరు జాబితాపై ఈ నెల 15వరకు కాకినాడ, పెద్దాపురం ఆర్డీవో కార్యాలయాల్లో అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుంద న్నారు. జిల్లాలో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ అధి కారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలోని ప్రతి అంశంపై పూర్తి అవగాహన పెంపొం దించుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నిక జరిగేందుకు కృషి చేయాలని డీఆర్వో తెలిపారు. అనంతరం నీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై అనుసరిం చాల్సిన విధానాలపై మాస్టర్ ట్రైనీ, ఇరిగేషన్ డీఈ ఏ.రవికుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. శిక్షణ కార్యక్రమంలో పెద్దాపురం ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు అన్ని మండలాల తహశీల్దార్లు, ఇరిగేషన్ ఏఈలు ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొంతిన సురేష్ ఔదార్యంతో జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీలు

## 65 మంది ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీలు

ప్రజా భూమి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,లంపకలోవ సొసైటీ మాజీ అధ్యక్షుడు గొంతిన సురేష్ పోస్టు ఆఫీస్ నందు లభించే బజాజ్ యాక్సిడెంటల్ హెల్త్ ఇన్సూరెన్స్ కు రుసుము చెల్లించి జర్నలిస్టుల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు.సుమారు 65 మంది జర్నలిస్టులకు గొంతిన సురేష్ ఇన్సూరెన్స్ రుసుము చెల్లించారు.ఈ సందర్భంగా గొంతిన సురేష్ మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలని లేవనెత్తి పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తూ,నిత్యం ఎంతో ఒత్తిడి జీవితం అనుభవించి ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, ప్రజా సమస్యలను,పాలకుల తప్పులను ఎత్తి చూపి సమాజ అభ్యుదయానికి జర్నలిస్టులు చేస్తున్న కృషిఅభినందనీయమని అన్నారు.జర్నలిస్టులకు తన వంతుగా ప్రమాద సమయంలో వారి కుటుంబాలకు భరోసా కల్పించేలా పోస్టల్ ఇన్సూరెన్స్ అందించేందుకు నిర్ణయం తీసుకున్నానని ఆయన తెలిపారు.జర్నలిస్టులకు పోస్టల్ అకౌంట్ తో పాటు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిన గొంతిన సురేష్ కి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పోస్టల్ సిబ్బంది పోస్టల్ ఇన్సూరెన్స్ యొక్క ఉపయోగాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు గంటా మహాలక్ష్మి రావు (చంటిబాబు),మండల టిడిపి పార్టీ అమరాది వెంకటరావు,సీనియర్ నాయకులు యాళ్ల జగదీష్, కొమ్ముల కన్నబాబు,పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభ రెడ్డి

ప్రజా భూమి కిర్లంపూడి



ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభ రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 2017లో మండల కేంద్రమైన కిర్లంపూడి ఏనుగు వీధి కాపుల రామాలయం వద్ద ముద్రగడ పద్మనాభ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎంతో అట్టహాసంగా మంగళవారం ఆవిష్కరించారు. విగ్రహాన్ని ఆవిష్కరించి ఏడు సంవత్సరాల పూర్తి చేసుకుని 8 వ సంవత్సరంలోకి అడుగుపెడుతుండడంతో మంగళవారం ముద్రగడ తన అభిమానులతో అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి గజ మాలలు వేయడమే కాకుండా, పూలాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు భారతదేశమే కాకుండా, యావత్ ప్రపంచం కొనియాడుతుందన్నారు. అటువంటి మహనీయుని ఆశయాలను ఆచరించవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,వైస్ ఎంపీపీ బొద్దేటి గణపతి,మండపాక చలపతి, సంగన వెంకటేశ్వర రావు, బిళ్ళ కుర్తి శివాజీ,కురుమళ్ళ చిన్ని, ఇంటి వెంకటరాము,దాడి పెద్ద బుజ్జి, డాక్టర్ అందే చిట్టికొండ, జగపతినగరం మాజీ ఉప సర్పంచ్ దూళిపూడి నారాయణరావు,నక్కా అప్పలరాజు,శరకణం సంతోష్, ఏనుగు వీధి రామాలయం కమిటీ పెద్దలు,కిర్లంపూడి, జగపతినగరం దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తైపీ ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ (టి ఈ సి సి) తో ఆదిత్య అవగాహన ఒప్పందం

ప్రజాభూమి గండేపల్లి.




ఆదిత్య విశ్వవిద్యాలయం తైపీ ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ (టీఈసీసీ ) యొక్క విద్యా విభాగంతో ఒక అవగాహన ఒప్పందం (ఎం ఓ యు )పై సంతకం చేసినట్లు యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ ఎన్. సతీష్ రెడ్డి తెలిపారు. ఇది సాంస్కృతిక మరియు విద్యా మార్పిడిని పెంపొందించడానికి ప్రధాన భాగస్వామ్యాన్ని సూచిస్తుంది. ఈ సహకారం ఆదిత్య యూనివర్శిటీ విద్యార్థులలో ముఖ్యంగా మాండరిన్‌లో భాషా నైపుణ్యాలను పెంపొందించడం, ఉద్యోగ అవకాశాల కోసం వారి అభ్యాస అనుభవాన్ని మరియు భాషా నైపుణ్యాలు మెరుగుపరచడంపై దృష్టి సారిస్తోంది అని వివరించారు. ఢిల్లీలో ఆదిత్య యూనివర్శిటీలో ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ డాక్టర్ పి.ఎస్. రంజిత్ మరియు టీఈసీసీలో ఎడ్యుకేషన్ డివిజన్ డైరెక్టర్ శ్రీ పీటర్స్ చెన్, భారతదేశంలో తైవాన్ రాయబారి బౌషువాన్ గెర్, సీఈఓ శ్రీ విజయ కౌమార్ సాక్షిగా జరిగిన కార్యక్రమంలో ఎంఓయూ పై సంతకాలు చేశారు.ఈ సహకారం కింద, పాఠ్యాంశాలను రూపొందించడంలో మరియు మాండరిన్ భాషా కోర్సులను మూల్యాంకనం చేయడం లో నిపుణులైన మాండరిన్ ఉపాధ్యాయులను నియమించడంలో టి.ఈ.సి.సి విశ్వవిద్యాలయానికి సహాయం చేస్తుంది. ఈ ఉపాధ్యాయులు అవసరమైన సెమిస్టర్‌లలో మాండరిన్ భాషా కోర్సులను నిర్వహిస్తారు, విద్యార్థుల భాషా నైపుణ్యాలు మరియు సాంస్కృతిక అవగాహనను విస్తృతం చేయడంలో సహాయపడతారు, ప్రత్యేకంగా తైవాన్ సెమీకండక్టర్ మరియు ఐ.టి. పరిశ్రమలలో ఇంటర్న్‌షిప్%ౌ% భారతదేశం మరియు తైవాన్ మధ్య విద్యా మరియు సాంస్కృతిక సంబంధాలు బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన దిశను సూచిస్తుంది. గ్లోబలైజ్డ్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించే ఆదిత్య యూనివర్సిటీ మిషన్‌కు ఈ సహకారం మద్దతునిస్తుంది. మాండరిన్ భాషా బోధన మరియు తైవానీస్ సంస్థలతో భాగస్వామ్యం ఏకీకరణ ద్వారా, విద్యార్థులు విభిన్న దృక్కోణాలు మరియు విద్యా వాతావరణంతో నిమగ్నమయ్యే అవకాశం ఉంటుంది.ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిత్య యూనివర్శిటీలో తైవాన్ ఎడ్యుకేషన్ సెంటర్ స్థాపన మాండరిన్ భాషా అభ్యాసం మరియు సాంస్కృతిక మార్పిడికి కేంద్రంగా ఉపయోగపడుతుంది, తైవాన్ పరిశ్రమలకు ప్రత్యేకమైన విద్యా వనరులు మరియు ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు అందిస్తుంది.

# శ్రీ సహస్ర చండీ యాగం వేద ఘోషతో మార్మోగిన ఆదిత్య ప్రాంగణం

ప్రజాభూమి గండేపల్లి.

సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం నందు ఈనెల 12 నుండి 16 వ తేదీ వరకు చతుర్వేద పారాయణ పురస్సర "శ్రీ సహస్ర చండీ యాగం" నిర్వహించనున్న విషయం విధితమే "శ్రీ సహస్ర చండీ యాగం" ఉదయం 5 గంటల నుండి గణపతి పూజా కార్యక్రమం తో ప్రారంభమైంది అని ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా.నల్ల మిల్లి శేషారెడ్డి తెలియజేశారు. గణపతి పూజ, పుణ్యాహ వాచనం, దీక్షా ధారణ,గోపూజ, యజ్ఞ శాల సంస్కారం,అఖండ దీపారాధన రుద్రాభిషేకం, చండీ హోమం,చండీ పారాయణం ,నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాల తో ఆదిత్య ప్రాంగణం వేద ఘోషతో మార్మోగింది. ఈ కార్యక్రమాలు ఐదు రోజులు జరుగు తాయని పరిసర ప్రాంత ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయంచాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి, శ్రీమతి రాజ్యలక్ష్మి, ప్రో చాన్సలర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి శ్రీమతి శృతి రెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి కృష్ణ దీపక్ రెడ్డి శ్రీమతి సుగుణ రెడ్డి, ఆదిత్య కంస్ట్రక్షన్స్ డైరెక్టర్ మేడపాటి భాస్కర్ రెడ్డి,శ్రీమతి గాయత్రి రెడ్డి, మరియు ఆదిత్య యాజమాన్య కుటుంబ సభ్యులు, సిబ్బంది, 100మంది ఋత్విక్కులు. భక్తులు. పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# కూటమి ప్రభుత్వం బీసీ,ఎస్సి, ఎస్టీ,మైనార్టీలకు వ్యవసాయానికి పెద్దపీట!

## - బిజెపి మండల అధ్యక్షులు సలాది.



ప్రజాభూమి, రామచంద్రపురం

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం బీసీలకు, ఎస్.సి,ఎస్ టి,మైనార్టీలకు వ్యవసాయానికి పెద్దపీట వేసిందని బిజెపి కాజులూరు మండల అధ్యక్షులు సలాది వీరబాబు పేర్కొన్నారు ఆర్దికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు అంకెలకు మించిన ప్రాధాన్యత ఉందని వీరబాబు అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో కుదేలైన ఆర్ధిక రంగాన్ని కేంద్రప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటి సిఎం పవన్ నిర్ణయా లతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టి పునఃనిర్మాణానికి ముందుకు వెళుతున్నారన్నారు. గతప్రభుత్వ హయాంలో ఆర్ధికరంగం కుదేలైన విషయం అందరికీ తెలిసిందేనని రాష్ట్రాన్ని అబివృద్ధి పదం వైపు నడిపిస్తూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం సంక్షేమ పదకాలు అందేలా చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని స్థంబించిపోయాయని ముఖ్య పథకాలకు చెల్లింపులు జరగలేదని,రాష్ట్రంలో వ్యవసాయాన్ని వెన్నెముకగా చూడగోరే 62 శాతం జనాభా ఈరంగంపై ఆదారపడి జీవిస్తున్నారని అన్నారు కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయంపెంచిందని, గతప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఈసంధర్భంగా వీరబాబు ఆరోపించారు. ప్రస్తుత బడ్జెట్ ఉన్నతవిద్యకు,ఆరోగ్యరంగానికి,పంచాయితీరాజ్, గృహనిర్మాణం,రోడ్లు,భవనాలకు,జలవనరులు, వ్యవసాయ రంగానికి,కోట్లాది రూపాయిలు కేటాయింపు చేయడం అభినందనీయ మన్నారు. విద్యార్దులకు గత ప్రభుత్వ హాయాంలో 3 వేలకోట్లు చెల్లించాల్సి ఉండగా ఆబకాయిలు దశల వారీగా నిధులు విడుదలచేసి విద్యార్దులకు చదువుకు ఆటంకం లేకుండా చేస్తామని కేశవ్ అసెంబ్లీలో ప్రకటించారని కూటమి ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని సలాది వీరబాబు ఈసంధర్బంగా హర్షం వ్యక్తం చేశారు.

# జిజిహెచ్ డిప్యూటీ సూపరిటెండెంట్ గా ప్రొఫెసర్ ఎమ్.పి.ఆర్ విఠల్ బాధ్యతల స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ గా ఆర్థో పెడిక్ హెచ్.వో.డి ప్రొపెసర్ డాక్టర్ ఎమ్.పి.ఆర్ విఠల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఆయన పలు దఫాలు ఇన్చార్జ్ సూపరింటీండెంట్ గా బాధ్యతలు నిర్వర్తించి సమర్ధవంత సేవలు అందించి అందరి మన్ననలు పొందారు. ఒక పక్క తమ విభాగం విధులు చేపడుతూ మరో ప్రక్క ఆసుపత్రి పర్యవేక్షణ, సిబ్బంది సమన్వయము చేస్తూ పారదర్శక సేవలు అందిస్తూ వచ్చారు. తాజా గా డాక్టర్ విఠల్ డిప్యూటీ సూపరింటేండెంట్ బాధ్యతలు చేపట్టడం పై పలువురు వైద్యులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సూపరింటెడెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

# యూనియన్ బ్యాంక్ సేవలు మరింత విస్తృతం పర్చాలి

## - డిఆర్వో వెంకట్రావు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



యూనియన్ బ్యాంక్ దాదాపు 105 సంవత్సరాలుగా సేవలు అందించడం గర్వించదగ్గ విషయమని, బ్యాంక్ సేవలు మరింత విస్తృతం చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.వెంకట్రావు ,సీపీవో త్రినాధ్,ఐడియల్ విద్యా సంస్థలు ఛైర్మన్ డా.పి.చిరంజీవిని కుమారి అన్నారు. యూనియన్ బ్యాంక్ 105 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ బ్యాంక్ శాఖలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యాతిధులుగా పాల్గొన్న వారు కేకు కోసి ఖాతాదారులకు, బ్యాంక్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు కలెక్టరేట్ శాఖ ఖాతాదారులకే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా నమ్మకమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పరంగా బ్యాంకు శాఖకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ సురేష్ కుమార్, శివకుమార్, విజయ్ కుమార్, అశోక్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్ షణ్ముహన్ సాగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

పౌర గ్రంథాలయ శాఖ అధీనంలోని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే 57వ?? జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్స్ మరియు కర పత్రాలను గౌరవ. కాకినాడ జిల్లా కలెక్టర్అండ్ మేజిస్ట్రేట్ షణ్మోహన్ సగిలి వారు ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి ఎల్ ఎన్ .ఎస్ .వి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబరు 14 నుండి 20 వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించుట జరగునని, అలాగే ఈ సంవత్సరం కూడా 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు నవంబర్ 14 నుండి 20 తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ వారం రోజులు వివిధ కార్యక్రమాలు అనగా మొదటి రోజు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం మొదలు బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, విద్యార్థిని, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కవి సమ్మేళనం, గ్రంథాలయ ఉద్యమకారుల సంస్కరణ సభలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగునని అన్నారు. కావున ఈ వారోత్సవాల్లో అందరూ పాల్గొని ఈ వారోత్సవాలను జయప్రదం చేయవలసిందిగా కోరినారుఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్ ఛార్జ్ కే కిషోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీపురం వెంకటేశ్వరరావు , గ్రంథాలయ సిబ్బంది డి రవికుమార్.ఎస్ . రాజు మరియు కార్యాలయ సిబ్బంది ఎం . శ్రావ్య . టీ సాయి వెంకట్రావు పాల్గొనడం జరిగినది.



# నవంబర్ 27, 28 తేదీలో అంతర్జాతీయ తెలుగు సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

**అంతర్జాతీయ తెలుగు సదస్సు బ్రోచర్ ఆవిష్కరించినఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య వై. శ్రీనివాసరావు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

నవంబర్ 27, 28 తేదీల్లో జరుగనున్న అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య వై. శ్రీనివాసరావు ఆవిష్కరించారు. దీనికి సంబంధించిన వివరాలు ఆయన తెలియజేస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, మద్రాస్ విశ్వవిద్యాలయం మరియు ఎస్.వి.కె.పి.అండ్ డా.కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పెనుగొండ సంయుక్త ఆధ్వర్యంలో "విశ్వర్షి వాసిలి వాఙ్మయ వరివస్య" అనే అంశంపై అంతర్జాతీయ తెలుగు సదస్సును ఈనెల 27, 28 తేదీల్లో పెనుగొండ కళాశాలలో నిర్వహిస్తున్నారని తెలిపారు. విశ్వర్షి ఇంటి పేరు వాసిలి ఇంట పెట్టిన పేరు వసంత కుమార్ అని సాహిత్య ప్రపంచానికి 50 పైచిలుకు పుస్తకాలతో రచయిత డా? వాసిలి వసంత కుమార్ గా 5 దశాబ్దాలుగా సుపరిచితులన్నారు. పాత్రికేయ రంగంలో కాలమిస్ట్ డా? వాసిలిగా, విశ్వర్షి వాసిలిగా గత 20 ఏళ్ళుగా పాఠకులకు పరిచితులు, పత్రికల సంపాద˘కునిగా అనుభవజ్ఞులుగా, 50 ఏళ్ళుగా యోగ సాధకులు, మాస్టర్ యోగమార్గంలో



గురువులు, వీరి వ్యాయం పై విస్తృత పరిశోధనలు జరిగాయని తెలిపారు. వీరు మద్రాసు విశ్వ విద్యాలయం తెలుగు విభాగంలో మొదటి బ్యాచ్ ఎం.ఏ. విద్యార్థి, వ్యాయం పై మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి పి.హెచ్.డి. చేశారని, 50 కు పైగా గ్రంథాలు వ్రాసారని తెలిపారు. రెండు రోజుల సదస్సు ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్, ఎస్.వి.కె.పి. అండ్ డా.కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.అప్పారావు, కళాశాల పూర్వ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య రంకిరెడ్డి రామ్మోహన్ రావు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు మరియు సదస్సు కన్వీనర్ డాక్టర్ కె.వి.ఎన్.డి. వరప్రసాద్ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేయాలి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత చదువులకు తొలిమెట్టు అయిన పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు పదవ తరగతి విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత సాధించాలనే సంకల్పంతో రూపొందించిన వంద రోజులు కార్యాచరణ ప్రణాళికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యతోనే విద్యార్థుల చదువు ఆగిపోకూడదనే ఆలోచనతో వారి రేపటి భవితకు పాఠశాల విద్య నాంది కావాలని పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు తప్పిపోకూడదని ప్రత్యేక కార్యాచరణను ప్రతి ఏడాది చేపట్టడం జరుగుతోందన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ 100 శాతం వారు ఉత్తీర్ణత సాధించేలా పకడ్బందీ ప్రణాళికతో అధికార యంత్రాంగం ముందుకు సాగుతున్నదన్నారు. పాఠశాలలో తరగతుల నిర్వహణ అనంతరం, సాయంత్రం వేళ విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నదనీ విద్యార్థులకు





ఎప్పటికప్పుడు టెస్టులు నిర్వహించి, అధ్యయనంలో వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నా రు. విద్యార్థులకు పాఠ్యాంశాలలో పట్టు సాధించేలా పునశ్చరణ తరగతులు పటిష్టంగా నిర్వహించాలన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు ఈ యేడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే ధ్యేయంగా పెట్టుకొని విద్యా శాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టిందన్నారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా ఫలితాలు ఉండేలా జిల్లా అధికార యంత్రాంగం కార్యాచరణ రూప కల్పన చేసిందన్నారు. ప్రతి విషయంలో ఆయా పాఠ్యాంశాలపై వారాంతంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తూ సామర్థ్యాలను అంచనా వేసి పురోగతికి చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు ప్రతి సబ్జెక్టుకు సంబంధించి ప్రత్యేకంగా ప్రశ్నలు రూపొందించి పరీక్షలు నిర్వహిస్తున్నారనీ జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో గణితంలో విద్యార్థులకు ప్రత్యేకంగా మెళకువలు నేర్పించడం జరుగుతుందన్నారు. గణితంపై విద్యార్థుల్లోని భయాన్ని పోగొట్టేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను ఉత్తీర్ణతకు కృషి చేయాలని డీఈవో షేక్ సలీం భాషకు సూచించారు. స్లిప్, ప్రీ ఫైనల్ టెస్టులు పూర్తయిన వెంటనే సమాధాన పత్రాలను దిద్ది ఇవ్వడం ద్వారా మరుసటి టెస్టు వెనుకబడిన విద్యార్థులను సన్నద్ధం చేసేలా సలహాలు, సూచనలు జారీ చేయాలన్నారు. దీని ద్వారా విద్యార్థుల్లోని లోటుపాట్లను ఉపాధ్యాయులు సవరించే అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట అదనపు తరగతులు నిర్వహిస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణమి సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి కె సూర్య ప్రకాశం, బి హనుమంత రావు, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎన్నికలు ఆర్ట్స్ కళాశాలలో రిసీప్షన్ కేంద్రం పరిశీలన

**జిల్లా వ్యాప్తంగా 20 పోలింగు కేంద్రాలు ఏర్పాటు**
**డిసెంబర్ 4 వ తేదీ పోలింగు మెటీరియల్ పంపిణీ**
**సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గా జిల్లా రెవిన్యూ అధికారి నియామకం**
**డిసెంబర్ 5 వ తేది ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకూ పోలింగు - కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని పోలింగు కేంద్రాల కు మెటీరియల్ తరలించేందుకు నగరంలో ఆర్ట్స్ కళాశాలలో రిసీప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. మంగళవారం నగరంలోని ఆర్ట్స్



కళాశాల, ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల ను డి ఆర్ వో, ఆర్ డి వో లతో కలిసి కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, జిల్లా పరిధిలో మొత్తం 20 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చెయ్యగా : ప్రతి మండలం ఒక్కొక్కటి చొప్పున, రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో రెండు పోలింగు కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్, ఎన్నికల సిబ్బంది స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి డిసెంబర్ 4 వ తేదీన బయలుదేరి వారికీ కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి పోలింగ్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. కలెక్టరు వెంట డిఆర్వో టి. శ్రీరామచంద్రమూర్తి, ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జనసేన యువనేత శ్రీరామ్ పుట్టినరోజు వేడుకలు!

**యువత అభిమానులు పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్.**
**ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు.ఉచితంగా మందులు పంపిణీ.**
**వృద్ధులు, మహిళలకు బట్టలు ,రొట్టెలు ,పండ్లు పంపిణీ.**
**మండలంలో పలు గ్రామాల్లో యువత , పార్టీ శ్రేణులు కేక్ కటింగ్.**

ప్రజాభూమి,రామచంద్రపురం.

జనసేన యువనేత దివంగత అన్యం గోవిందు తనయుడు శ్రీరామచంద్రమూర్తి పుట్టినరోజు పురస్కరించుకుని , ఆయన అభిమానులు ,జనసేన పార్టీ శ్రేణులు అట్టహాసంగా పుట్టినరోజు వేడుకను నిర్వహించారు.ఈమేరకు మంగళవారం కాజులూరు శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో సేవా తత్పరుడు అన్యం శ్రీరామచంద్రమూర్తి పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గత రెండు నెలలుగా శ్రీరామ్ యూత్ యువత తమ ఆలోచనతో గ్రామానికి ఆయన చేసిన సేవకు గుర్తింపుగా పుట్టినరోజు వేడుకలు తమదైన శైలిలో చేసేందుకు కార్యాచరణ, ప్రణాళికతో, పలు కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయి.దీంతో ఆయన సేసిన సేవలకు గ్రామంలోనే కాకుండా మండల పరిధిలో పలు గ్రామాల్లో సైతం శ్రీరామ్ పుట్టినరోజు వేడుకలు యువత కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.గత పది సంవత్సరాల నుండి దివంగత లైబ్రేరియన్ అన్యం గోవిందు , గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ బ్యాగులు స్కూల్ కిట్లు పంపిణీ చేయడం ప్రాథమిక పాఠశాలల వసతులు కల్పనకు ఆర్థిక సహాయం చేయడం, వృద్ధులకు సేవా కార్యక్రమం, అనేకం చేయటం తద్వారా యువకుల్ని ఆకర్షించడం ఆయువకుల ద్వారా కార్యక్రమాలు చేయించడం జరిగేది. ఈ కార్యక్రమాలు గోవిందు చేతుల మీదగా జరుగుతున్నప్పటికీ, ఒక శక్తి



వెనకాల ఉండి నడిపిస్తున్న సంగతి అందరికీ తెలిసినదే, అలాగే గ్రామంలో మాగ్రామం నేను పుట్టిన ఊరు ప్రతి ఒక్కరినీ ప్రేమగా పలకరించుతూ, వారికి ఏదో చేయాలి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పం గట్టిగా ఉండి అలాంటి దశలో పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆయన తండ్రి గోవిందు శ్రీ కారం చుట్టిన నడిపించిన కార్యక్రమాన్ని నేడు శ్రీ రామ్ నడిపిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేయించడం, ఆయన సేవా కార్యక్రమాలకు ఆకర్షిస్తూ యువకులు శ్రీరామ్ యూత్ గా ఏర్పడడం, శ్రీరామ్ యూత్ చేతుల మీదుగా కూడా కార్యక్రమాలు చేయడం, సేవను మరింత దగ్గరగా ప్రజలకు సేవలందించాలన్న సంకల్పంతో కంకణం కట్టుకున్నారు, ఈక్రమంలో జనసేన పార్టీ ఎలక్షన్లో భాగంగా యువత ఇక్కడ చురుగ్గా పాల్గొనడం, యువకులందరూ సంయుక్తంగా ఒక మహాశక్తిగా ప్రభంజనంగా ఎలక్షన్లో విజయం సాధించడం జరిగింది. ఏది ఏమి అయినప్పటికీ పబ్లిసిటీ ఇష్టం లేని శ్రీరామ్ ఏ ఒక్క కార్యక్రమంలోనూ పబ్లిసిటీ చేయలేదు, ప్రస్తుతం పుట్టినరోజు ఆయన అభిమానులు చేయాలని శ్రీరామ్ యూత్ నిర్ణయించుకుంది, దాంట్లో భాగంగా మంగళవారం గ్రామంలో ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య నిపుణులచే, కంటి వైద్య శిబిరం ఏర్పాటు





చేశారు.ఇక్కడ ఐ డ్రాప్స్, కళ్ళజోళ్ళు, పలువురు కి ఆపరేషన్లు, వృద్ధులకు పంచలు, దుప్పట్లు పంపిణీ ఇక్కడ కు హాజరైన ప్రముఖులు సమక్షంలో శ్రీ రామ్ చేతులుమీదుగా అందజేశారు పుట్టినరోజు అంటే కేక్ కట్ చేయడం బిర్యానీ తినడం అనే ఆలోచన కు బిన్నంగా సేవ చేయడం నలుగురికి అండగా ఉండడం, అనేది ఆదర్శంగా ఉండేలా చేసారు, శ్రీరామ్ యూత్, యువకులు, ఈ సందర్భంగా ఈరోజు కాజులూరులో సుమారు 650 మంది ఈసేవా కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన, మాజీ ఎంపిపి యాళ్ళ కృష్ణారావు రావు మాట్లాడుతూ శ్రీరామ్ చిన్నప్పుడు నుంచి సేవాభావం కలిగిన వ్యక్తి అనిఆయన తండ్రి గోవిందు హయాంలో స్కూల్లో పలు సేవా కార్యక్రమాలు చేసారని ఆయనని స్ఫూర్తిగా తీసుకుని యువకులందరూ, ముందుకు రావడం అదేబాటలో శ్రీ రామ్ ముందుకు వెళ్ళడం స్ఫూర్తిదాయకం, అభినందనీయమని కొనియాడారు, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్రీరామ్ ఆరు నెలల క్రితంమే పరిచయం ఉన్నప్పటికీ ఆయనతో ఆరు జన్మలుగా సంబంధం ఉందనే బావన మనసుకు హృదయానికి తెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి లీడర్ గంధం రాజు, మండల జనసేన బిజెపి టిడిపి టిడిపి అధ్యక్షులు బొండా వెంకన్న , సలాది వీరబాబు, పేపకాయల బాబ్జి, కాజులూరు వెలుగుబంట్ల శ్రీరామచంద్రమూర్తి, చాగంటి సోమన్న ,యాళ్ళ వెంకటరమణ, యాళ్లకాసులు, యాళ్ల రవి వెలుగుబంట్ల గంగరాజు, పాల్గొన్నారు, కాగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతం చేసిన, పెద్దలకు, నాయకులకు, కాజులూరు గ్రామ ప్రజలకు, ఈసంధర్బంగా శ్రీ రామచంద్రమూర్తి హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాభూమి
అనంతపురము/ప్రకాశం/తిరుపతి

## శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామితెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించండి

### - తెప్పోత్సవ శాశ్వత ఉభయదాత డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తెప్పోత్సవం ఈనెల 13వ తేదీ బుధవారం సాయంత్రం ఐదు గంటలకు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో గల పుష్కరినీ నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరుగునని తెప్పోత్సవం శాశ్వత ఉభయదాత, శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలుడాక్టర్ చెప్పల్లి కనకదుర్గ తెలిపారు. మార్కాపురం మరియు పరిసర ప్రాంత ప్రజల ఇలవేలుపైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తెప్పోత్సవం శాస్త్రక్తంగా వేదమంత్రాలు నడుమ స్వామివారు పుష్కరిణిలో విహరించుననీ, భక్తులంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. తెప్పోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆమె కోరారు

## పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సందర్శించిన సిపిఐ నేతలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సిపిఐ నేత పోలిట్ బ్యూరోసభ్యులు. బివి. రాఘవులు పూల సుబ్బయ్య వెలుగొండ ను ప్రాజెక్ట్ సందర్శించారు సందర్శించిన వారిలో వై.వెంకటేశ్వరరావు, హనీఫ్, కొండారెడ్డి, ఏపీ డబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు ఎన్వి రమణతదితరులు ప్రాజెక్టు ను పరిశీలించారు. ప్రాజెక్టు పనుల వివరాలను అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు.

## విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రూరల్ మండలంలో విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు 41 బృందాలుగా విడిపోయి సుమారు 32 గ్రామాలలో 1445 సర్వీసులు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో అనధికారికంగా వాడుతున్న, మాల్ ప్రాక్టీస్ కేసులు మరియుఅధికలోడువినియోగిస్తున్న వినియోగదారులు మీద కేసులు రాయడం జరిగింది. సుమారు 63 కేసులు లకు గాను ఒక లక్ష 67 వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ తనిఖీలు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం పి.వి. నాగేశ్వరరావు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిపి ఈ, ఒంగోలు శ్రీమతి హైమావతి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్. ఇంజనీర్,మార్కాపురం ఎస్. సియా నాయక్అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్. ఇంజనీర్, మార్కాపురం రూరల్వై నాగేంద్ర మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంభం గిద్దలూరు వివిధ మండలాల ఏఈలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయాలి

### -రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పురందరేశ్వరినీకోరిన పి.వి కృష్ణారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం. భారతీయ జనతా పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు విజయవాడ: రాష్ట్ర బిజెపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరిని, మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆగిపోయిన మార్కాపురం మెడికల్ కళాశాల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి ఆర్ఆర్ ప్యాకేజీ విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విధంగా మార్కాపురం జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు కూటమి ప్రభుత్వం లో భాగస్వామిగా బీజేపీ నుంచి వత్తిడి తేవాలని కోరారు.

## గాజువాక మోటార్ వర్కర్స్ అసోసియేషన్ వారి మీటింగ్

ప్రజా భూమి గాజువాక:



గాజువాక మెకానిక్ సభ్యులందరూ ఈరోజు మీటింగ్ పెట్టుకోవడం జరిగింది. ఈ మీటింగ్ అనకాపల్లి జిల్లా కోడూరులో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఎంఎస్ఎం పార్కు గురించి ప్లాట్లు వేశారు. కానీ ఆ ప్లాట్లు గతంలో పది సంవత్సరాల నుంచి మెకానిక్ కేటాయిస్తామని రాజకీయ నాయకులు , ఏపీఐఏసి వారు చెప్పడం జరిగింది. ఇప్పుడు ఆ ప్లాట్లు, ఆన్లైన్లో పెట్టి అమ్మకాలు జరుపుతున్నారు మెకానికులందరూ కూడా ఏదైతే కోడూరులో ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ ఫ్లాట్లు కూడా మెకానిక్ అసోసియేషన్ కేటాయించాలని వాళ్ళందరూ కూడా శాసనసభ అధ్యక్షులు పల్లా శ్రీను వాసరావు ని అలాగే కలవడం జరిగింది.

## ప్రత్యేక దత్తత సంస్థను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్...

ప్రజా భూమి గాజువాక:



అనకాపల్లి జిల్లా నందు గల మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం లో గల ప్రత్యేక దత్తత సంస్థను జిల్లా కలెక్టర్, విజయ కృష్ణన్ చేతుల మీదిగా ప్రారంభించటం జరిగినది. ఈ ప్రత్యేక దత్తత సంస్థ నందు 0 నుండి 6 సంవత్సరాల వయస్సు మధ్య గలిగిన (తల్లి దండ్రులు కోల్పోయిన పిల్లలు, వదిలి వేయబడిన పిల్లలు, తల్లి దండ్రులు బిడ్డను పెంచుకోలేక సంస్థకు అప్పగించిన పిల్లలు) వీరి కోసం ఈ సంస్థ 24 గంటలు పనిచేస్తుంది. ఈ సంస్థ నందు మేనేజర్, సామాజిక కార్య కర్త, ఏ. ఎన్. ఎమ్, ఆయాలు చౌకీదార్ సిబ్బందిగా పనిచేస్తుంటారు. ఈ సంస్థ నందు గల పిల్లలను కేంద్ర దత్తత వనరుల సంస్థ ద్వారా పిల్లలు లేని వారు దత్తత కొరకు ధరఖాస్తు చేసుకొన్న వారికి దత్తత యిచ్చుట కొరకు పని చేస్తుంది. కలెక్టర్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా గా వేణుగోపాలుని కళ్యాణం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో అంగరంగ వైభవంగా కనులు పండుగ శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక కళ్యాణ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా ఆలయం వద్ద మహిళా భక్త సమాజం వారిచే స్వామి అమ్మవార్లకు కళ్యాణ అలంకరణ గావించారు యాజ్ఞిక బ్రహ్మ సుదర్శనం మాధవ మణికంఠచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం జరిపించి స్వామివారి పాదుక ప్రక్షాళన జరిపించారు అనంతరం నూతన వస్త్రాలు సమర్పించి కళ్యాణ అలంకరణ చేశారు. అనంతరం గజవాహనంపై స్వామివారి గ్రామోత్సవం జరిగింది. రాత్రి ఆలయం వద్ద లగ్నాష్టక చూర్ణిక తదితర వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఆలయ కార్య నిర్వహణ అధికారి నున్న శ్రీరాములు పట్టు వస్త్రాలు సమర్పించగా అర్చకులు విజయ జనార్ధనాచార్యులు వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి సేవాసమితి ప్రెసిడెంట్ చెరుకుపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ మోహన్. సభ్యులు మల్యాల గోపాలకృష్ణ అప్పలరాజు బాబు కొల్లూరీ లక్ష్మీ ప్రియాంక. దేవస్థానం సిబ్బంది సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.

## పొలంపిలుస్తుంది కార్యక్రమం

### - ప్రత్తి మిరప పంటలలో రైతులకు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు సలహాలు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలంలోని గోగులదిన్నె, వేములకోట గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి, గ్రామంలోని మోర నారాయణ రెడ్డి అనే రైతు యొక్క మిరప పొలంను పరిశీలించి రైతులకు, మిరప లో ఆశించు రసంపీల్చు పురుగులు మరియు వాటి నివారణ చర్యల గురించి తెలిపారు. వేములకోట గ్రామంలో ప్రత్తి పంటను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. గోగులదిన్నె మరియు వేములకోట సచివాలయం దగ్గరలో గ్రామసభ నిర్వహించి మిరప, ప్రత్తి పంటల సస్యరక్షణ చర్యలపై రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రబీలో మినుము, మిరప, వరి, మొక్కజొన్న, జొన్న, శనగ వంటి పంటలు సాగు చేసే రైతులే బీమా చెల్లిచాలని తెలిపారు. గోగులదిన్నె గ్రామం యందుపొగాకుబదులుప్రత్యామ్నాయ పంటలు కంది, మినుము, కొర్ర, సజ్జలు, శనగ, పెసర, బొబ్బర్లు వంటిపైర్లుసాగుచేసుకోవాలనితెలియజేసారు. వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరల వలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని ఆయన రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోగులదిన్నె, వేములకోట వీ.ఏ.ఏ లుసిబ్బందిశివకుమార్, మల్లికార్జున్, మరియు రైతులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### 49వ రాష్ట్ర సభల గోడపత్రికలు విడుదల. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి.

ప్రజా భూమి, లేపాక్షి




అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 49 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 49వ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లా కేంద్రంలో 49వ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఏఐఎస్ఎఫ్ ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తోందన్నారు. జాతీయ నూతన విద్యా విధానం వల్ల రాష్ట్రంలో పలు విద్యాసంస్థలు మూతపడ్డాయని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో విద్యామంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలను 2500 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా హాస్టల్ భవనాలను నిర్మించాలన్నారు. పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులపాటు విజయనగరంలో నిర్వహించే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల్లో విద్యారంగ సమస్యలపై సుదీర్ఘ చర్చలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పవన్ ,నితిన్, వసంత్, హరీష్, చరణ్ ,గిరి, మునాఫ్, త్రిదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## 20నశ్రీ భ్రమరాంబికా అమ్మవారి ప్రతిష్టా-కుంభాభిషేకమహోత్సవం.!

ప్రజా భూమి,చంద్రగిరి:



ఎం ఆర్ పల్లి బైపాస్ రోడ్ లోని ఎల్ ఎస్ నగర్ నందు ఈనెల 20వ తేదీ బుధవారం శ్రీ భ్రమరాంబికా అమ్మవారి ప్రతిష్టాకుంభాభిషేక మహోత్సవమునిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు చెంగారెడ్డి,ఉమాపతి రెడ్డి,ఆలయ మేనేజర్ లీల ప్రకాష్ సమక్షంగా తెలిపారు. ఇందులో భాగంగా 18వతేదీ సాయంత్రం 6 గం"లకుగణపతి పూజ,పుణ్యాహవాచనం ,అఖండం, బ్నుత్విగ్వరణం,రక్షాబంధనం,వాస్తు పూజ,వాస్తు బలి,పర్యగ్ని కరణం ,తీర్థ పరిగ్రహణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, నైవేద్యం, హారతి, మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వితరణ. 19 వతేదీ ఉదయం వేదపారాయణ, కలశ స్థాపన,ప్రాతః కాల పూజ, అవాహితదేవతల హెూమాలు, లఘు పూర్ణాహుతి,నైవేద్యం, హారతి ,మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వితరణ. సాయంత్రంవేద పారాయణం,సాయంకాల పూజ,ఆవాహిత దేవతా హెూమాలు,లఘు పూర్ణహుతి,ఓషధీస్నపన ము, కరి కోలం,శిఖర కలశ ప్రతిష్ట, శయనాది వాసము,ఆధార పీఠ పూజ,యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట,,నైవేద్యం,హారతి,మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వితరణ. 20వతేదీ బుధవారంఉదయం ఏడు గంటలకు వేద పారాయణ, ప్రాతఃకాల పూజ,అవాహిత దేవత హెూమములు, కళాన్యాస హెూమాలు, నేత్రోన్మీలన,ప్రాణ ప్రతిష్ట,కళాన్యాసము,పంచ దర్శనములు,మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మహాకుంభాభిషేకము, పంచామృతా భిషేకము,అర్చన, నైవేద్యం,హారతి ,మంత్రపుష్పం,మహా దాశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణనిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆలయ ప్రధాన అర్చకులు దివాకర్ స్వామి, ధర్మేంద్ర స్వామి, వంశీ స్వామి పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో శ్రీ చైతన్య చిల్డన్స్అకాడమీవిద్యార్థుల విజయకేతనం!

ప్రజా భూమి,చంద్రగిరి:



తిరుపతిలోని ఎస్ వి ఆర్ట్స్ కళాశాల శ్రీనివాస క్రీడా ప్రాంగణంలో సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నవంబర్ 9, 10 తేదీల్లో నిర్వహించారు. ఈ పోటీలలో కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో చంద్రగిరి శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ కటా కుమితె విభాగాలలో 25 మంది విద్యార్థులు పాల్గొనగా 3 బంగారు పథకాలు, 6 వెండి పథకాలు, 16 రజిత పథకాలు సాధించారు. వీరి విజయానికి కృషి చేసిన మాస్టర్ శివకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ సురేష్ మరియు కరస్పాండెంట్ బి.వి కృష్ణారెడ్డి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.




## దాడిని తీవ్రంగా ఖండించిన ఏపీ ఓలా సంఘం అధ్యక్షుడు జీవరత్నం



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురంఎంపీడీవోకార్యాలయం ఆవరణలో పరుచూరిలో ఏపీఓపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన నిరసన తెలిపిన ఉద్యోగులు ఈ సందర్భంగా ఏపీవోల సంఘం అధ్యక్షుడు జీవరత్నం మాట్లాడుతూ ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండాచర్యలు తీసుకోవాలని జీవరత్నం కోరారు.

## ముగ్గురు ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

### ఆరు ద్విచక్ర వాహనాలు స్వాదినం




ప్రజాభూమి, తాడిపత్రి:

ముగ్గురు ద్విచక్ర వాహనాల దొంగలను అరెస్టుచేసి, వారివద్ద నుంచి ఆరు ద్విచ్రవాహనాలను స్వాదీనం చేసుకున్నామని పట్టణ సీఐ సాయి ప్రసాద్ తెలిపారు. స్థానిక పట్టణ పోలీసుస్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పట్టణ సీఐ సాయి ప్రసాద్ మాట్లాడుతూచుక్కలూరు బ్రిడ్జివద్ద సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ముగ్గురు ద్విచక్ర వాహనంపై వెళుండగా ఆపి, ప్రశ్నించగా సరియైన సమాధానం చెప్పక పోవడంతో పోలీసు స్టేషన్ కు తరలించి విచారణ చేయగా, ద్విచక్ర వాహనాలు దొంగలించామని తెలిపారన్నారు. పట్టణంలోని సీపీఐ కాలనీకి చెందిన తలారి నారాయణ, పట్టణంలోని హరిజన వాడకు చెందిన ముచ్చుకోట పెద్దన్న, తాడిపత్రి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన దూదేకుల తెలికి రఫీలను అరెస్ట్ చేసి వారి స్వాదీనంలోనున్న రెండు హీరో స్ప్లెండర్ ప్లస్, హీరో ప్యాషన్ ప్లస్, హెూండా షైన్, యమహా క్రస్, బజాజ్ ప్లాటినా ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ద్విచక్ర వాహనాలు తాడిపత్రి పట్టణంలో వివిధ ప్రాంతాలలో దొంగిలించబడినవిగా గుర్తించామని తెలిపారు. వారిపై కేసునమోదు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు హిందూపురం విద్యార్థులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి కరాటే పోటీలలో పలువురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. బాలురు అండర్ -14 విభాగంలో జాన్ విక్టర్, మహమ్మద్, జై శోభన్, కైఫ్, లవన్ కుమార్, సాజిద్ ఖాన్, సుదీప్ రెడ్డి,అండర్ - 14 బాలికల విభాగంలో డింబు శ్రీ, అన్విత, యాసిని, మంజుశ్రీ, గౌరీ, అనన్య, సాయి హిమనీ, యాలిని, జ్ఞాన చరిత, బాలికల అండర్ - 17 విభాగంలో భావన, వర్షిత, నాగ వర్షిత, దీపిక, శరణ్య, సమీరా రెడ్డి, హాసిని రెడ్డి, నేహా, అండర్ - 17 బాలర విభాగంలో మహీధర్ నాయక్, నూర్ మొహమ్మద్, వేణు, తేజ, అకీబ్ , రాహుల్, కైఫ్, లక్ష్మీనరసింహారెడ్డి లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ .జి.ఎఫ్ కార్యదర్శి మురార్జీ యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్, ప్రధానోపాధ్యాయురాలు సుధామణి, కార్య నిర్వహణ కార్యదర్శి ఫైరోజ్, పిడి నాగమణి, కరాటే మాస్టర్లు జనార్ధన్ రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, షేక్షావలి, షాకీర్, ఇనాయత్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# జై హనుమాన్‌లో రానా?

'జై హనుమాన్' సినిమాపై అంతకంతకూ అంచనాలు పెంచేస్తున్నాడు దర్శకుడు ప్రశాంత్‌వర్మ. ఇటీవలే ఇందులో హనుమాన్‌గా 'కాంతార'ఫేం రిషబ్‌శెట్టిని పరిచయం చేస్తూ విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆడియన్స్‌ని ఓ రేంజ్‌లో ఆకట్టుకున్నది. తాజాగా ఇప్పుడు మరో సర్‌ప్రైజ్ ఇచ్చారు ప్రశాంత్‌వర్మ. నటుడు రానా, రిషబ్‌శెట్టితో కలిసి దిగిన ఫొటోను తన ఎక్స్(ట్విటర్)లో పంచుకుంటూ.. దానికి 'జై జై హనుమాన్' అని క్యాప్షన్ జోడించి, రిషబ్‌శెట్టి, రానా దగ్గుబాటి, ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌ను కోట్ చేశారు. దీంతో ఇప్పుడు ఈ ఫొటో ఫిల్మ్ సర్కిల్స్‌లో చర్చనీయాంశమైంది. రానా ఈ ప్రాజెక్ట్‌లో భాగం అవుతున్నాడని ఈ పోస్ట్ చెప్పకనే చెప్పింది. ఒక వేళ చేస్తే అది కథను మలుపుతిప్పే పాత్రే అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నితిన్ కొత్త అవతారం



నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రెస్టీజియస్ మూవీ 'తమ్ముడు'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. వచ్చే ఏడాది మహాశివరాత్రి సందర్భంగా ఈ సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఓ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. కాగడాను చేత పట్టుకొని, భుజాన పాపను ఎత్తుకుని పరుగెడుతున్న నితిన్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆయనతో పాటు ఊరి జనం కూడా కాగడాలతో వెంట వస్తుండటం ఆసక్తిని రేకెత్తిస్తున్నది. నితిన్ న్యూ లుక్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. లయ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కేవీ గుహన్, సంగీతం: అజనీష్ లోకనాథ్, నిర్మాణం: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్.

# సుస్వరాల జీబ్రా



సత్యదేవ్, డాలీ ధనుంజయ లీడ్‌రోల్స్ చేస్తున్న చిత్రం 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకుడు. ఎస్ఎన్‌రెడ్డి, ఎస్ పద్మజ, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మాతలు. ఈ నెల 22న సినిమా విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలోని తొలిపాటను మేకర్స్ విడుదల చేశారు. 'మేరీ తేరీ..' అంటూ సాగే ఈ పాటను పూర్ణాచారి రాయగా, రవి బస్రూర్ స్వరపరిచారు. విజయలక్ష్మి, సంతోష్ వెంకీ ఆలపించారు. హీరోహీరోయిన్లు సత్యదేవ్, ప్రియా భవానీశంకర్ పాత్రల కెమిస్ట్రీని ఈ పాటలో అద్భుతంగా విష్కరించారని, విజువల్స్ కూడా సూపర్‌గా ఉంటాయని మేకర్స్ తెలిపారు. సత్యరాజ్, సత్య అక్కల, జెన్నిఫర్ పిషినాటో, సునీల్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మాటలు: మీరాఖ్, కెమెరా: సత్య పొన్మార్, సహనిర్మాత: ఎస్.శ్రీలక్ష్మీరెడ్డి.



# 17 ఏండ్ల తర్వాత?

సూపర్‌స్టార్లకు జోడీగా సూపర్‌స్టారే ఉండాలి. అప్పుడే తెరకు నిండుదనం. నయనతార ఇంటికి నిర్మాతలు క్యూ కట్టేది కూడా అందుకే. షారుక్, రజనీకాంత్ లాంటి సూపర్‌స్టార్లకు సరైన జోడీ నయనతారే అని ఇప్పుడు చాలా మంది దర్శక, నిర్మాతల భావన. అందుకే దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కూడా రీసెంట్‌గా నయనతారను కలిశారట. 'స్పిరిట్' కథ కూడా వినిపించాడట. ఆమెక్కూడా కథ, పాత్ర బాగా నచ్చాయని వినికిడి. ప్రభాస్ 'స్పిరిట్'లో నయన్ నటించనున్నట్టు గతంలోనే వార్తలొచ్చాయి. అయితే.. అందులో నిజం ఎంతుందో తెలీక, అది రూమర్‌గానే మిగిలిపోయింది. ఇప్పుడైతే ఆ వార్త గట్టిగానే వినిపిస్తున్నది. సాధారణంగా సందీప్‌రెడ్డి కథల్లో కథానాయిక పాత్రకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. పాత్ర తీరుతెన్నులు కూడా కొత్తగా ఉంటాయి. అందుకే నయన్ జాక్‌పాట్ కొట్టేసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2007లో వచ్చిన 'యోగి' సినిమాలో ప్రభాస్‌తో జతకట్టింది నయనతార. ఇప్పుడు 'స్పిరిట్'లో ఆమె నటిస్తే.. 17ఏండ్ల తర్వాత ప్రభాస్ తో నటించినట్టవుతుంది.

# లక్కీభాస్కర్‌తో ఆ కోరిక తీరింది

నేరుగా తెలుగులో నటించి హ్యాట్రిక్ హిట్స్ కొట్టిన పరభాషా నటుడిగా కమల్‌హాసన్ అప్పట్లో రికార్డు సృష్టించారు. మహానటి, సీతారామం, లక్కీభాస్కర్ విజయాలతో ఆ రికార్డును ఇప్పుడు దుల్కర్ సల్మాన్ సమం చేశారు. కమల్‌ని తెలుగువాళ్లు తమ హీరోగా చూస్తారు. ఇప్పుడు దుల్కర్‌ని కూడా అలాగే చూస్తున్నారు. వైవిధ్యమైన నటన వల్లే దుల్కర్‌కి ఇది సాధ్యమైంది. 'లక్కీభాస్కర్' విజయానందంలో ఉన్న ఆయన.. సోమవారం హైదరాబాద్‌లో విలేకరులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆ వివరాలివి.

- నాకెప్పట్నుంచో వాస్తవానికి దగ్గరగా ఉండే మధ్య తరగతి తండ్రి పాత్ర చేయాలనుండేది. అది 'లక్కీభాస్కర్'తో నెరవేరింది. బ్యాంకింగ్ నేపథ్యాన్ని తీసుకొని మధ్య తరగతి కుటుంబకథ చెప్పడం నిజంగా కొత్త ప్రయోగం. నా దృష్టిలో ఇది రియల్ స్టోరీ. బ్యాక్‌గ్రౌండ్‌లో హర్షద్ మెహతా లాంటివాడు భారీ స్కాం చేస్తుంటే, ఒక చిన్న బ్యాంక్ ఉద్యోగి తన పరిధిలో స్కాం చేయడం అనేది కొత్త పాయింట్. దర్శకుడు వెంకీ అట్లూరి ఎంతో రీసెర్చ్ చేసి సామాన్యులకు కూడా అర్థమయ్యేలా ఈ బ్యాంకింగ్ సబ్జెక్ట్ రాసుకున్నారు.
- నా పాత్రలో ఉండే నెగెటివిటీని నేను ఎంజాయ్ చేశాను. మనలోని నటుడు బయటకు రావాలంటే ఇలాంటి పాత్రలు చెయ్యాలి. షారుఖ్‌ఖాన్ లాంటి వాళ్లే నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు చేశారు. అలాంటి వాళ్లే నాకు స్ఫూర్తి. నటుడిగా నాకెంతో సంతృప్తినిచ్చిన పాత్ర భాస్కర్. ఆ పాత్రలో ఎన్నో ఎమోషన్సున్నాయి.
- విలువ కట్టలేని ప్రేమను తెలుగు ప్రేక్షకులు నాపై చూపిస్తున్నారు. దానికి తగ్గట్టే మంచి కథలు పడ్డాయి. అందుకే ఈ వరుస విజయాలు. అంతేతప్ప ప్లాన్ చేస్తే విజయాలు రావు. కష్టానికి ప్రతిఫలం దక్కినందుకు మాత్రం చాలా ఆనందంగా ఉంది.



- రిజల్ట్ విని వెంకీకి ఫోన్ చేసి మరీ నాన్న అభినందించారు. సూపర్‌స్టార్ మమ్ముట్టి కొడుకునైనా నా ఆలోచనలు మాత్రం సాధారణంగానే ఉంటాయి. తెలుగులో సినిమాలు చేస్తున్నానని తెలిశాక నాన్న నన్ను చాలా మెచ్చుకున్నారు. 'బ్యూటిఫుల్ లాంగ్వేజ్.. చెయ్' అని ఎంకరైజ్ చేశారు. తెలుగంటే ఆయనకు అంతిష్టం. ప్రస్తుతం తెలుగులో 'ఆకాశంలో ఒక తార' అనే సినిమా చేస్తున్నా. ఆ సినిమా కూడా చాలా బావుంటుంది.

# బెల్లంకొండ -భైరవం-



బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కథానాయకుడిగా, విజయ్ కనకమేడల దర్శకత్వంలో కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్న చిత్రానికి 'భైరవం' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. సోమవారం టైటిల్‌ని పరిచయం చేస్తూ ఈ సినిమా ఫస్టులుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ లుక్‌లో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ రగ్గడ్‌గా కనిపిస్తున్నారు. నేపథ్యంలో కాగడాలు పట్టుకొని నిలుచున్న ప్రజలతోపాటు ఓ దేవాలయం కూడా కనిపిస్తున్నది. కథపై ఆడియన్స్‌కి ఆసక్తి పెంచేలా ఈ పోస్టర్ ఉన్నది. ప్రముఖ తారాగణం నటిస్తున్న ఈ హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాలో మంచు మనోజ్, నారా రోహిత్ ప్రత్యేక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి మాటలు: సత్యర్షి, తూమ్ వెంకట్, కెమెరా: హరి కె.వేదాంతం, సంగీతం: శ్రీచరణ్ పాకాల, సమర్పణ: డా.జయంతి లాల్ గడ.

# అత్యంత శక్తిమంతంగా



సాయిదుర్గతేజ్ కథానాయకుడిగా రోహిత్ కేపీ దర్శకత్వంలో ఓ పీరియాడ్ యాక్షన్ డ్రామా రూపొందుతున్న విషయం తెలిసిందే. కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మాతలు. ఐశ్వర్యలక్ష్మి కథానాయిక. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇందులో జగపతిబాబు ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఆయన పాత్రను పరిచయం చేస్తూ ఓ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో జగపతిబాబు రగ్గడ్ లుక్‌తో కనిపిస్తున్నారు. సాయిదుర్గతేజ్ అత్యంత శక్తిమంతమైన పాత్ర ఇందులో చేస్తున్నారని, పాన్ ఇండియా స్థాయిలో సినిమాను విడుదల చేయనున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్.

# సేతుపతి విశ్వరూపం



వెట్రిమారన్ దర్శకత్వంలో రూపొందిన 'విడుదల' చిత్రం గత ఏడాది విడుదలై తెలుగు ప్రేక్షకులను సైతం ఆకట్టుకున్నది. ఆ సినిమా సెకండ్ పార్ట్ కోసం ఆడియన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. 'విడుదల' క్లైమాక్స్‌లో ప్రవేశించే విజయ్ సేతుపతి పాత్ర 'విడుదల 2'లో ప్రధానంగా సాగుతుందని మేకర్స్ తెలిపారు. డిసెంబర్ 20న సినిమా విడుదల కానుంది. ఈ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించేందుకు ఎంతోమంది నిర్మాతలు పోటీపడగా, నిర్మాత చింతపల్లి రామారావు ఫ్యాన్సీ రేటుకు ఈ సినిమాను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏడు జాతీయ అవార్డులు అందుకున్న ఏకైక దర్శకుడు వెట్రిమారన్. ఆయన దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నందుకు గర్వంగా ఉంది. విజయ్ సేతుపతి నట విశ్వరూపాన్ని ఇందులో చూస్తారు.' అని అన్నారు.

# మూడోరోజు ముచ్చటగా..

అనుష్క లీడ్‌రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు 'ఘాటి' అనే పేరుని ఖరారు చేశారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ మూడు రోజులు మాత్రమే మిగిలివుంది. సరిగ్గా మూడో రోజు అనుష్క పుట్టినరోజు. అదే రోజు ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుండటంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకొని సినిమా ఫస్ట్‌లుక్‌తో పాటు, స్పెషల్ గ్లింప్స్‌ని కూడా మేకర్స్ విడుదల చేయనున్నారు. ఈ సినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు కూడా ఆ రోజే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. 'వేదం' తర్వాత క్రిష్ దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న సినిమా ఇదే కావడం విశేషం.





# వరుణ్ ధావన్ విభిన్న కోణాలు

వరుణ్‌ధావన్, కీర్తి సురేశ్, వామికా గబ్బి, జాకీ ష్రాఫ్ లీడ్‌రోల్స్ చేస్తున్న చిత్రం 'బేబీ జాన్'. మురాద్ ఖేతా, ప్రియా అట్లీ, జ్యోతిదేశ్‌పాండే నిర్మాతలు. కలీస్ దర్శకుడు. డిసెంబర్ 25న సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ మూవీ టీజర్ రిలీజ్ అయ్యింది. రెండు నిమిషాల నిడివి గల ఈ టీజర్.. చీమల గుంపు ఏనుగును ఎలా ఓడించగలదో ఓ యంగ్ గర్ల్ చెప్పే మెస్మరైజ్ కథనంతో మొదలైంది. సిన్సియర్ పోలీస్‌గా, ప్రేమగల తండ్రిగా, యాక్షన్ హీరోగా, నైపుణ్యం గల వంటవాడిగా.. ఇలా మల్టీషేడ్స్‌తో వరుణ్ ధావన్ పాత్ర ఈ టీజర్‌లో ఆవిష్కృతమైంది. వరుణ్ స్లో మోషన్ స్టంట్స్, దానికి తగ్గ నేపథ్య సంగీతం టీజర్లో హైలైట్స్‌గా నిలిచాయి. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చే సినిమా ఇదని మేకర్స్ చెబుతున్నారు. జియో స్టూడియోస్‌తో కలిసి అగ్ర దర్శకుడు అట్లీ సమర్పిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కిరణ్ కౌశిక్, నిర్మాణం: అట్లీ, ఏ ఫర్ యాపిల్ అండ్ సినీ 1 స్టూడియోస్.



# ప్రేమకు దారితీసిన కలయిక

'ఇందులో నా పాత్ర పేరు సుహానా. బాగా డబ్బున్న అమ్మాయి. బబ్లీ గార్ల్. ఇంట్లో ఇచ్చిన ఫ్రీడమ్ వల్ల నచ్చిన వెకేషన్‌కు వెళ్తూ ఉంటుంది. అలా ఓ చోట హీరోని కలుస్తుంది. ఆ కలయిక ప్రేమగా మారుతుంది. తర్వాత ఏం జరిగింది? అనేదే ఈ సినిమా కథ. నాకు బాగా నచ్చిన కథ ఇది. చాలాకాలం తర్వాత ఈ తరహా పాత్ర చేశాను. అయితే.. కష్టం అనిపించలేదు. ఈజీగా చేసేశా.' అని హెబ్బా పటేల్ అన్నారు. చేతన్ కృష్ణకు ఆమె జోడీగా నటించిన చిత్రం 'ధూం ధాం'. సాయికిశోర్ మచ్చా దర్శకుడు. ఎం.ఎస్.రామ్‌కుమార్ నిర్మాత. ఈ నెల 8న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో హెబ్బా పటేల్ విలేకరులతో ముచ్చటించింది. 'మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. పోలెండ్‌లో అందమైన ప్రదేశాల్లో చిత్రీకరణ జరిపాం. నిర్మాత రామ్‌కుమార్ మమ్మల్ని చాలా బాగా చూసుకున్నారు. పోలెండ్‌లో ఏ రోజూ మాకు ఇబ్బంది కలగలేదు. ఆయన పాషన్‌తో నిర్మించిన సినిమా ఇది. దర్శకుడు సాయికిశోర్ సరదాగా ఉంటూ, ఈజీగా మానుంచి అవుట్‌పుట్ తీసుకున్నారు. చేతన్ మంచి కోస్టార్. ఇద్దరం పోటీపడి నటించాం. గోపీసుందర్ సంగీతం సినిమాకు హైలైట్‌గా నిలుస్తుంది. కుటుంబ భావోద్వేగాలు, ప్రేమ, వినోదం మేళవింపుగా రూపొందిన 'ధూం ధాం' అందర్నీ ఆట్టుకుంటుందని నమ్మకంతో ఉన్నాం' అని హెబ్బా పటేల్ చెప్పారు.

# కావాలయ్యా.. నువ్వే కావాలయ్యా..

అగ్రహీరో రవితేజ తమ్ముడి కొడుకు మాధవ్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'మిస్టర్ ఇడియట్'. సిమ్రాన్ శర్మ కథానాయిక. గౌరి రోణంకి దర్శకత్వంలో జె.జె.ఆర్.రవిచంద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలో సినిమా విడుదల కానుంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఈ చిత్రంలోని పాటను సోషల్‌మీడియా ద్వారా విడుదల చేసి, చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. 'కావాలయ్యా.. నువ్వే కావాలయ్యా..' అంటూ సాగే ఈ పాటను భాస్కరభట్ల రాయగా, అనూప్‌రూబెన్స్ స్వరపరిచారు. గాయని మంగ్లీ ఆలపించారు. హీరోహీరోయిన్లపై చిత్రీకరించిన ఈ పాట సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: శ్యామ్, వంశీ, కెమెరా: రామ్‌రెడ్డి, సమర్పణ: యలమంచి రాణి.



# రాక్షసుడ్ని ఎలా సంహరించాడు?



'నరుడు హరుడై రాక్షసుడ్ని ఎలా సంహరించాడు? అనే ప్రశ్నకు సమాధానమే మా 'జాతర'. వాస్తవ సంఘటనలకు ఫిక్షన్‌ని జోడించి ఈ చిత్రాన్ని రూపొందించాను. ఇప్పటివరకూ ఎవరూ టచ్ చేయని పాయింట్ ఇది.' అని సతీష్‌బాబు రాటకొండ అన్నారు. ఆయన నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'జాతర'. దియా రాజ్ కథానాయిక. రాధాకృష్ణారెడ్డి, శివశంకర్‌రెడ్డి నిర్మాతలు. త్వరలో సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో నటుడు, దర్శకుడు సతీష్‌బాబు రాటకొండ విలేకరులతో ముచ్చటించారు. 'ఇందులో హీరో పాత్రకు మూడు డైమన్షన్స్ ఉంటాయి. తను ఒక ఫేజ్ నుంచి మరో ఫేజ్‌కి వెళ్లేందుకు ప్రేమ అనేది ఒక మీడియంలా ఉపయోగపడింది. ఇది మంచి ప్రేమకథ కూడా. నిర్మాతల సపోర్ట్ వల్లే సినిమాను ఇంతబాగా తీయగలిగాను.' అని సతీశ్‌బాబు చెప్పారు. 'చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన ఓ అమ్మోరి గుడి.. ఆ చుట్టుపక్క గ్రామాల్లో ఫేమస్. ఏడాదిన్నర పాటు ఆ ప్రాంతంతో ఇంటరాక్ట్ అయి, రీసెర్చ్ చేసి ఈ స్క్రిప్ట్ రాశాను. స్థానిక మూలాలున్న కథ ఇది. అందుకే అక్కడి వాళ్లతోనే నటింపజేశాం. హీరోయిన్ దియా రాజ్ కూడా చక్కగా అభినయించింది. తప్పకుండా పెద్ద హీరోయిన్ స్థాయికి ఎదుగుతుంది. టెక్నికల్‌గా కూడా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది' అని తెలిపారు రాటకొండ సతీష్‌బాబు.

## ఒంటిమిట్ట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### - సిపిఎం మండల కార్యదర్శి కోనేటి నరసయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలంలో వర్షాలు సకాలంలో పడక రైతులు వేసిన పంటలు తీవ్రంగా నష్టపోయారు కాబట్టి కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి కోనేటి నరసయ్య డిమాండ్ చేశారు మంగళవారం ఉదయం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్రమణమ్మకు ఒంటిమిట్ట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కే నర్సయ్య మాట్లాడుతూ గత సంవత్సరం కూడా వర్షాలు పడక రైతులు తీవ్రంగా నష్టపోయారు ఇప్పుడు ఖరీఫ్ సీజన్లో కూడా సకాలంలో వర్షా లేక వేసిన పంటలు ఎండిపోయాయి కాబట్టి కరువు మండలం గా ప్రకటించాలని అన్నారు లేనియెడల ఈనెల 14వ తేదీ సిపిఎం జిల్లా పిలుపుమేరకు కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైనా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది మహిళలకు నెలకు 1500 అమ్మ ఒడి పథకం కింద చదువుకున్న పిల్లలందరికీ 15 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు నేటికీ అమలు చేయలేదన్నారు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా అమలు చేయలేదన్నారు రైతులకు పెట్టుబడి క్రింద ఏడాదికి 20000 రూపాయలు బ్యాంకులలో జమ చేస్తామని ప్రకటించారు ఇంకా రైతులకు ఎటువంటి సహాయం అమలు చేయలేదన్నారు ప్రభుత్వ భూములు అర్హులైన వారందరికీ భూ పంపిణీ అమలు చేయాలని తెలిపారు సాగులో ఉన్నటువంటి పేదలకు సాగు పట్టాలు మంజూరు చేయాలన్నారు ఉపాధి హామీ పథకం కింద మరో వంద రోజులు పనులు కల్పించాలని నేటికీ ధరలు కనుగొనంగా 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పుల్లయ్య సుబ్బరాయుడు గురుస్వామి గంగాధర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ప్రతి ఒక్కరు చేయించుకోండి

### - ఎన్ సి డి సర్వే 3.0 ను ప్రతి ఒక్కరు సహకరించండి
### - ఒంటిమిట్ట డాక్టర్ హిమె శ్వేత

ప్రజా భూమి ఒంటిమిట్ట:



క్యాన్సర్ వ్యాధిని సకాలంలో గుర్తించడం వల్ల పెను ప్రమాదం నుండి తప్పించుకోవచ్చుని అందుచేత ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించు కోవాలని ఈనెల 14వ తారీకు నుండి మండల వ్యాప్తంగా ఇంటింటికి సర్వే నిర్వహించి స్కీనింగ్ పరీక్షలు నిర్వహించ బడునని మంగళవారం నాడు ఒంటిమిట్ట డాక్టర్ హిమ శ్వేత ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎన్సిడి సర్వే 3.0 ప్రకారం 18 సంవత్సరాలు దాటిన స్త్రీ, పురుషులు ప్రతి ఒక్కరూ ఈ పరీక్షలకు అర్హులని క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించడం వల్ల సకాలంలో సరైన వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి బయటపడేందుకు అవకాశం ఉందని అన్నారు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, బిపి, షుగర్,హెచ్ బి, పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే ప్రముఖ డాక్టర్ల వద్ద వైద్యం అందించడం జరుగుతుందని అన్నారుఈ వైద్య పరీక్షలకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు.

## మహిళలకు డిజిటల్ అక్షరాస్యత పై అవగాహన సదస్సు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ఉల్లాస్ ప్రోగ్రాము మీద శిక్షణ గ్రామీణ ప్రాంతాలలో వయోజనులకు స్త్రీలకు డిజిటల్ అక్షరాశ్యత మరియు ఆర్థిక అక్షరాశ్యత మరియు న్యాయ అక్షరాశ్యత పై మంగళవారం స్థానిక శ్రీ శక్తి భవనంలో అవగాహన కల్పించి ప్రజలకు అవాహాగాహన కల్పించుట కొరకు నిర్వహించడమైనది. మహిళలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో రమణారెడ్డి, ఏపీఎం, గ్రామ సమాఖ్య సభ్యులు, కార్యదర్శులు ఓబులేసు, రాజీవ్ రెడ్డి, సీసీ లు పిచ్చయ్య, శివరామ కృష్ణా, జయచంద్ర, రవి, పోలయ్య, రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా మా గ్రామంలో నీటి సమస్య మారలేదు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామం హరిజనవాడ 1 మాదిగ వాడలో దాదాపు 250 గడప గాను ప్రభుత్వం పూర్వం రెండు బోర్లు వేయించారు. ఒక బోరు గత రెండు నెలల నుంచి రిపేర్ లో ఉన్నది సర్పంచి మరియు పంచాయతీ సెక్రటరీ పట్టించుకోకపోగా ఉన్న ఒక బోరు మూడు రోజుల నుంచి రిపేర్ లో ఉన్నది సర్పంచ్ సావిత్రమ్మకి తెలియజేయగా సర్పంచ్ భర్త అయినా చిలుకూరి పీరయ్య మీ ఊరికి మోటర్లు రిపేరు చేపించను నీ దిక్కున కాడ చెప్పుకో మీ హరిజనవాడలో ఎన్నికల సమయంలో ఓటుకి 2000 రూపాయలు వంతున డబ్బులు ఇచ్చాను నాకు ఊరికే ఎవరు ఓటు వేయలేదు అంటూ గ్రామ ప్రజలతో గొడవకు వస్తున్నాడు పంచాయతీ సెక్రెటరీ భాష కి తెలియజేయడం జరిగింది గతంలో మీ గ్రామంలో ఏ సమస్య వచ్చినా నాకు చెప్పండి సర్పంచ్ తో పనిలేదు నేను రిపేరు చేపిస్తా అని చెప్పిన వ్యక్తి ఈరోజు నాకు సంబంధం లేదు సర్పంచ్ మాత్రమే మోటర్లు రిపేర్ చేయించాలి అని అంటున్నారు. గ్రామంలో నీటి సమస్యతో పక్కనున్న పొలాల దగ్గరకు పోయి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది అధికారులు మరియు రాజకీయ నాయకులు మా బాధ ఆలకించి మా గ్రామంలో నీటి సమస్య పరిష్కరిస్తారనికవలకుంట్ల హరిజనవాడ గ్రామ ప్రజలు ప్రార్థన.

## టిడిపి సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా

### రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి

ప్రజాభూమి, పులివెందుల



తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా కలుగుతుందని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మహబూబ్ బాషా పేర్కొన్నా రు.స్థానిక పట్టణంలోని నగిరిగుట్టలో మంగళవారం టిడిపి సభ్యత్వ నమోదును ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వం యొక్క ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టిడిపి సభ్య త్వం ఉన్న వారికి పార్టీ రూ.5లక్షల ప్రమాద బీమాతో పాటు ఆ కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపా రు. అనంతరం పలువురి చేత సభ్యత్వ నమోదు చేయించారు.

## కూలీలతోనే ట్రాక్టర్లకు ఇసుక నింపుకోవాలి

### - పెన్నా నదిలో హిటాచీలు,వాడితే సహించే ప్రసక్తే లేదు
### - దర్జిపల్లి క్వారీ తనిఖీ చేసిన ఆర్డిఓ జాన్ ఇర్విన్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



దర్జీపల్లి ఇసుక క్వారీ వద్ద అక్రమం గా హిటాచిలతో ఇసుకను లోడింగ్ చేస్తున్నారని ఫిర్యాదులు అందడంతో ఆర్డీవో జాన్ ఇర్విన్, ఒంటిమిట్ట తహసిల్దార్ రమణమ్మ, ఎస్సై శివప్రసాద్ తో కలిసి మంగళవారం నాడు పెన్నా నది పరివాహక ప్రాంతం అయినా దర్జీపల్లి ఇసుక క్వారీని ఆర్డిఓ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఇసుకను కూలీలతోనే, వాహనాలకు నింపుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ హిటాచీలు వాడకూడదని అలా వాడితే చర్యలు తప్పవని క్వారీ నిర్వాహకులను సూచించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెన్నా నది పరివాహక ప్రాంతాల ప్రజలు ఎడ్లబండ్లతో స్వచ్ఛందంగా కూలీల ద్వారా ఇసుకను నింపుకొని సొంత అవసరాలకు వినియోగించుకోవచ్చని వారికి ఎటువంటి అనుమతి అవసరం లేదని ఆయన అన్నారు గృహ నిర్మాణదారులు ఎవరైనా ఇసుక కావాలంటే రెవెన్యూ (వీఆర్వో) అధికారుల అనుమతి పత్రం తీసుకొని ఇసుక తరలించవచ్చని అలా కాకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు క్వారీ యజమానులు ఇసుకను డంపింగ్ ప్రాంతానికి తరలించి అక్కడ నుంచి ట్రాక్టర్ల, టిప్పర్లకు,లోడింగ్ చేయవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమణమ్మ ఎస్ఐ శివప్రసాద్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## యువ ఉత్సవ్-2024 కార్యక్రమం విజయవంతం చేయండి

### - ప్రిన్సిపల్ విష్ణు వర్ధన్

ప్రజాభూమి పులివెందుల టౌన్



పట్టణంలోని జె ఎన్ టీ యూ కళాశాల లో యువ ఉత్సవ్ 2024 ప్రమోట్ చేయడంలో భాగంగా మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ విష్ణు వర్ధన్, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ అరవింద్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ ల చేతులమీదుగా గోడ పత్రాలు విడుదల చేశారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు , క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 16 న కడప యోగి వేమన యూనివర్సిటీ లో యువ ఉత్సవ్ లో భాగంగా నిర్వహిస్తున్న ఇండియా 2047 పోటీలు చిత్రలేఖనం, కవితా రచన, మొబైల్ ఫోటోగ్రఫీ, డిక్లమేషన్, సాంస్కృతిక ప్రదర్శనలు, సైన్స్ ఎగ్జిబిషన్ వంటి విభాగాలలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునే అవకాశముంటుంది. కావున 15 సంవత్సరాలు నిండిన యువత పోటీలలో పాల్గొని యువ ఉత్సవ్ పోటీలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## న్యాయ చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన

ప్రజాభూమి పులివెందుల టౌన్



మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప వారి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థినులకు బాలల న్యాయ చట్టం ,ఫోక్స్ చట్టము, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 తోపాటు పిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ,వాటి బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రాజెక్టు అధికారిని శ్రీలత వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే మీరు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకోగలరని తెలిపారు. తొందరపాటు నిర్ణయాలతో చక్కటి భవిషత్ ను కోల్పోకూడదు అని, మంచి చెడులు గ్రహిస్తూ అవగాహనతో నడుచుకున్నప్పుడే వారి ఉజ్వల భవిషత్తు కు బాటలు వేసిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ నాగేశ్వరి ,పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా

### - జిల్లా కార్యదర్శి సింగారెడ్డి. జయరామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా కలుగుతుందని జిల్లా కార్యదర్శి సింగారెడ్డి. జయరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సింగారెడ్డి జయరామిరెడ్డి, బాలస్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్ వి రమేష్, మల్లంగి భాస్కర్ రెడ్డి, జగన్నాథ రెడ్డి, శేషారెడ్డి, రామగంగిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ సభ్యత్వం యొక్క ప్రయోజనాలను వివరించారు. టిడిపి సభ్యత్వం ఉన్న వారికి టిడిపి పార్టీ రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. భీమా తో పాటు పాటు ఆ కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తుందని తెలిపారు. కనుక ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందాలని సూచించారు. అనంతరం పలువురి చేత సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మేదర రవికుమార్, మల్లంగి గోపాల్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, రెడ్డి కిషోర్, రామాంజనేయులు, మురళి, సుధాకర్, కొండారెడ్డి, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, సింగారెడ్డి ఆదిత్యా రెడ్డి, హరికుమార్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా ప్రణాళికలు తయారు చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళికలను పకడ్బందీగా తయారు చేయాలని శ్రీకాళహస్తి ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ విద్యారమ సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి అధ్యక్షతన గ్రామ పంచాయతీలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళికల తయారీ కి సంబంధించి శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జి పి డి పి) పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ప్రణాళికలను తయారు చేసి సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ,డిజిటల్ సహాయకులు, వివో లీడర్స్ పాల్గొన్నారు.

## బోధవ్యాది(ఫైలేరియాసిస్) సర్వే :సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



ప్రజాభూమి, పులివెందుల

వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెస్తవారిపల్లెలో బోధవ్యాధి సర్వే సందర్భంగా సోమవారం రాత్రి గ్రామములో రక్తపూతల సేకరణ చేయడం జరిగిందని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్ల డుతూ ప్రతి సంవత్సరము నవంబర్ నెలలో మండలానికి రెండు గ్రామాలను ఎంపిక చేసి బోధవ్యాది కి సంబంధించి రక్తపూతల సేకరణ చేయడం జరుగుతుంది అన్నారు. ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది అన్నారు.ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినప్ప టికీ తీవ్రమైన శారీరక తద్వారా మానసిక ఇబ్బందు లను కలుగజేస్తుంది అన్నారు. ముందుగా ఇది జ్వరంతో మొదలై లింఫ్ గ్రంధులు వాచి సంకల్లో గజ్జల్లో, బిళ్లలు కట్టడంతో మొదలై క్రమీణా అవయవాల వాపునకు దారితీస్తుంది అన్నారు. దీనినే బోదవ్యాధి అని అంటారు. దీనివలన కాళ్లు చేతులు స్తనాలు వాపు వస్తుందిఅన్నారు. ఈ వ్యాధి కారక పారసైట్ శరీరంలో ప్రవేశించిన కొన్ని సంవత్సరాలకు గాను వ్యాధి లక్షణాలు బయటపడవు అన్నారు. **నియంత్రణ:**సంవత్సరానికి ఒక మోతాదు డి.ఇ.సి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలిఅన్నారు. మురుగు కాలువలో చెత్తాచెదారం లేకుండా చూడాలి. దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ వీణ కుమారి ఆరోగ్య కార్యకర్త నాగేశ్వరి ఆశా కార్య కర్తలు శాంతి,లక్ష్మీదేవి,లక్ష్మీ దేవమ్మ పాల్గొన్నారు.

## కొమ్మలపాటి సత్య ప్రకాష్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం మార్కాపురం గ్రామవాసి. కర్నూలు జిల్లా బనగానపల్లె పట్టణ కస్పా పాఠశాలలో ఉపాధ్యాయడు గా పనిచేస్తున్న కొమ్మల పాటి సత్య ప్రకాష్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా విజయవాడలోని లబ్బీపేట ఏ కన్వెన్షన్ సెంటర్లో అందుకున్నారు. దీనికోసం ఆయన ఎంతో కష్టపడి కలను నెరవేర్చుకున్నారు. పోరుమామిళ్ళ, కాసినాయన మండలాల లో 15 సంవత్సరాలు విధులు నిర్వహించారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా బనగానపల్లెలో విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంతో బంధువులు, స్నేహితులు, సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## నిరక్షరాస్యులనుగుర్తించి అక్షరాస్యులుగా చేయడమే ,ఉల్లాస్, పథక ఉద్దేశం ఎంపీడీవో ముకుంద రెడ్డి




ప్రజా భూమి ముద్దనూరు

గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా చేయడమే ఉల్లాస పథకం ఉద్దేశం అని ఎంపీడీవో ముకుంద రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సిడిపిఓ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ దేశంలోని 2011 జనాభా జనాభా ప్రాతిపదిక పైన 15 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు కలవారు దాదాపు 25% పైబడి నిరక్షరాసులు ఉన్నారని వారిని కూడా అక్షరాసులుగా చేస్తూ అంగన్వాడి సెంటర్ల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే అంగనవాడి సెంటర్ హాజరయ్యే పిల్లలను కూడా ఉత్సాహపరుస్తూ వారికి అనుగుణంగా అక్షరాస్యత నేర్పించాలని అన్నారు. గతంలో సాక్షర భారత్ (వయోజన విద్య) తరహాలోనే ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అంగన్వాడి సెంటర్లను కూడా అనుసంధానం చేస్తూ సంబంధిత కార్యకర్త ఆయాల ద్వారా విద్య వల్ల జరుగు ప్రయోజనాలను తెలపడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ, మండల, విద్యాశాఖ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అలంకారంతో గౌరీదేవి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీ గౌరీదేవి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో గౌరీ దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు కుంకుమార్చన తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారుల పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఐదు రోజులపాటు కార్తీక మాస మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రెసిడెంట్లు నంబూరు కులాయప్ప, కటిక చంద్రశేఖర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ప్రెసిడెంట్లు కొత్తూరు రెడ్డయ్య, ఆరుశేర్ల రంగయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# అక్రమ మద్యం విక్రేతల బైండోవర్

## -సత్ప్రవర్తనతో మెలగాలని తహసిల్దార్ సూచనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కర్ణాటక మద్యం విక్రతలను తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల హిందూపూర్, పరిగి, చిలమత్తూరు, లేపాక్షి మండలాల్లో కర్ణాటక అక్రమ మద్యం అమ్మకం, వ్యాపార చేయుచున్న 26 మంది పాత ముద్దాయిలను సెక్షన్ 129 భారతీయ నాగరిక సురక్షా సంహిత చట్టం రెవిన్యూ కార్యాలయంలో మంగళవారం తహసిల్దార్ ఎదుట ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తహసీల్దార్ వెంకటేష్ లిఒక్కొక్కరికి రూ.లక్ష పూచి కత్తు మీద, ఒక సంవత్సర కాలానికి బైండోవర్ చేశారన్నారు. అలాగే ఇకపై సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అక్రమ మద్యం విక్రయాల వంటి కార్యకలాపాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారని లక్ష్మీ దుర్గయ్య వివరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్పించకుండా మెలగాలని, అశాంతికి కారణమైతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# ఇద్దరు మద్యం విక్రేతల అరెస్టు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ఎక్సస్టేషన్ పరిధిలో కర్ణాటక కర్ణాటక మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఇరువురిని అరెస్టు చేసి వారి నుండి మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సి.ఐ.లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. కొట్నూరు రైల్వే గేట్ సమీపంలో మారుతీ అనే వ్యక్తి నుండి 40 హైవార్డ్స్ విస్కీ కర్ణాటక ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా హిందూపురం మండలం కగ్గల్లు కు చెందిన మూర్తి అనే వ్యక్తి నుండి 46 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసులో నమోదు చేసి రిమాండ్ పంపినట్లు సిఐ చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, రమణ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాల మంజూరు చేయాలి

## -రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా

ప్రజాభూమి, హిందూపురంటౌన్




హిందూపురం పట్టణంలో అర్హత కలిగిన పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పేదలతో కలిసి సిపిఎం నాయకులు రెవెన్యూ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. తొలుత ఇందిరాపార్క్ నుండి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అనంతరం రెవెన్యూ కార్యాలయం చేరుకొని బైఠాయించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఇంటి పట్టాలు లేని పేదవారితో కలిసి సిపిఎం నాయకులు భూ పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు. అయితే పోలీసులు రెవెన్యూ అధికారుల నుండి పేదలకు ఎలాంటి నోటీసులు అందకపోయినా దౌర్జన్యం చేస్తూ భూ పోరాటాన్ని భగ్నం చేయడం తగదన్నారు. ఎన్నో ఏళ్లుగా పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందజేస్తున్న ఇప్పటి వరకు ఇంటి పట్టాలు ఇవ్వలేదన్నారు. దరఖాస్తు చేసుకుని అర్హత ఉన్న వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. వెంటనే ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాము, రమణ, బాబావలి, రాజప్ప, రామకృష్ణ, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు జ్యోతమ్మ, లక్ష్మీదేవి, సరస్వతి, నర్సింతాజ్, ఆయేషా పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల గోడప్రతులనుఆవిష్కరణ



ప్రజాభూమి, రాప్తాడు, కనగానపల్లె

57వ గ్రంథాలయ వారోత్సవాల గోడప్రతులను కనగానపల్లె గ్రంథాలయ అధికారి గోవింద ఎంఈఓ అరుణమ్మ ఆధ్వర్యంలో మంగళ వారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు గ్రంథాలయ వారోత్సవాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు తెలిపారు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని 14న ప్రారంభ వేడుకలు,బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన,మాదకద్రవ్యాలపై అవగాహన మరియు పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న నాయకులను స్మరించుకోవటం, 17న కవిసమ్మెలనం సెమినార్లు రచయితల సందేశాలు, 18నవిద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వపోటిల నిర్వహణ, 19న మహిళా సాధికారత పై అవగాహన,20 న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, చదవడం మాకిఇష్టం, ముగింపు వారోత్సవాలు బహుమతుల ప్రదానం.జరుగుతాయని గ్రంథాలయ అధికారి గోవింద తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



నగరంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం స్థానిక పాతూరుకు చెందిన నాగలక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును (రూ.30,000) పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేదలందరికీ అత్యుత్తమ వైద్యం అందజేసేందుకు సీఎంఆర్ఎఫ్ కింద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చినటువంటి చెక్కులను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కప్పట్రాళ్ళ సుశీలమ్మను వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ నుండి తప్పించాలి

## -తహసిల్దార్ కు విన్నవించిన వాల్మీకి నేతలు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



కప్పట్రాళ్ల సుశీలమ్మ అలియాస్ బొజ్జమ్మ ను రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ పదవి నుండి తొలగించాలని మంగళవారం స్థానిక వాల్మీకి నేతలు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం సత్య సాయి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ చిరు వాల్మీకి , హిందూపురం పార్లమెంట్ యువజన సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ వాల్మీకీ బోయ ఫెడరేషన్ ఛైర్మెన్ గా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొనే విధంగా ఉన్నతాధికారుల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్వ్యూలో సుశీలమ్మ తనకు తానే క్షుణ్ణంగా ఒప్పుకుని మేము వాల్మీకులు కాదని, తాము ఏకిలోళ్ళు,నాయుడు మమ్మల్ని కప్పట్రాళ్ళ గ్రామంలో దొరలు అంటారని చెప్పడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర వాల్మీకి నేతలు సైతం గుర్తించారన్నారు. తాము వాల్మీకీ బోయలు కాదని చెప్పినా కూడా ప్రభుత్వం ఆమెకు రాష్ట్రంలో 50 లక్షల జనాభా కలిగిన వాల్మీకీ బోయ జాతిపై ఎలా పెద్దరికం ఇస్తారని ప్రశ్నించారు. సమన్వయ లోపం కారణంగా ఇచ్చిన పదవి నుండి ఆమెని తొలగించి పార్టీ కోసం శాయశక్తులా కృషిచేసిన వాల్మీకులకు కట్టపెట్టాలని కోరారు. లేనిపక్షంలో తెలుగు దేశం పార్టీకి లాభం కంటే నష్టమే అధికంగా ఉంటుందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారుల ద్వారా నివేదిక తెప్పించుకొని సుశీలమ్మను పదవి నుండి తొలగించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం వాల్మీకి సంఘం పెద్దలు వినయ్ కృష్ణ, చోళేమర్రి రామకృష్ణ , కాలవ రాము, విశ్రాంత ఎస్సై లోకేష్, టైలర్ కొండ, లక్ష్మీనారాయణ, ఉమేష్, నారాయణప్ప, సూర్యనారాయణ, మహేష్, గంగాధర్ వాల్మీకులు పాల్గొన్నారు.

# ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకునే దిశగా బడ్జెట్ ఉంది

## - సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చారు
## - కరవు సీమ అనంతకు పెద్ద పీట వేయడం ఆనందంగా ఉంది
## - బడ్జెట్ పై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందన

ప్రజాభూమి, అనంతపురము



రాష్ట్రంలో ఐదేళ్ల పాటు జరిగిన ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకునే దిశగా కూటమి ప్రభుత్వంలోని తొలి బడ్జెట్ అడుగులు వేసినట్టు ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఓవైపు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే అభివృద్ధికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విడుదల చేసిన బడ్జెట్ మీద దగ్గుపాటి తన అభిప్రాయాన్ని ఒ?క ప్రకటన ద్వారా విడుదల చేశారు. వాస్తవంగా గత ఐదేళ్లలో జరిగిన తప్పిదాలను సరిచేస్తూ.. ఇప్పుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం అంటే సులవైంది కాదన్నారు. అనేక సవాళ్లు, ఆటుపోట్ల మధ్య ప్రయాణం సాగించాల్సిన సమయంలో బడ్జెట్ కూర్పు చాలా అద్భుతంగా ఉందన్నారు. 2.94లక్షల కోట్లతో ఏ రంగానికి ఎంత ప్రధాన్యత ఇవ్వాలన్నది ప్రధాన్యత ప్రకారం సమతూకం వేసినట్టుగా ఉందన్నారు. ఓవైపు అమరావతి రాజధాని.. ఇంకో వైపు పోలవరం లాంటి కీలమైన ప్రాజెక్టులు నిర్మిస్తూనే.. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాల్ని అమలు చేస్తున్నామని.. అలాగే ఇప్పుడు అమ్మకు వందనంతో పాటు ఇతర పథకాలకు నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఇందులో మరీ ముఖ్యంగా కరవు బారిన పడిన అనంతపురం జిల్లాకు గతంలో ఎప్పుడూ లేని విధంగా కేటాయింపులు చేశారన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.1077 కోట్లు ఇవ్వడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. బిందు సేద్యం, అన్నదాతకు పెట్టుబడి సాయం, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, పరిశ్రమలు, వాణిజ్యం, రహదారులు, పర్యావరణం, పర్యాటకం, సాంస్కృతిక, అటవీ, మైనార్టీ సంక్షేమ, యువజనుల అభివృద్ధికి భారీస్థాయిలో నిధులు కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. ఒక్క పట్టణాభివృద్ధికే రూ.16,705 కోట్లు కేటాయించారని, దీని వలన అనంతపురం నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా బడ్జెట్ రూపొందించారని, ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అపార్ జనరేషన్ సకాలంలో జరగకపోతే కఠిన చర్యలు

## - విద్యా, అనుబంధ శాఖల సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



జిల్లాలో అపార్ జనరేషన్ సకాలంలో పూర్తిగా జరగకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. స్పష్టం చేశారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పాఠశాల విద్యా శాఖపై విద్యా, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యూ డైస్ 2024-25 కింద జిల్లాలో మొత్తం 3,70,767 మంది విద్యార్థులు ఉండగా, ఇప్పటివరకు 2,17,892 మంది విద్యార్థుల అపార్ జనరేషన్ పూర్తిచేసి 58,77 శాతం మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 1,52,875 మంది విద్యార్థులకు అపార్ జనరేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు. అపార్ జనరేషన్ లో వెనుకబడి ఉండడం తగదని, సీరియస్ గా ఈ ప్రక్రియను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క పాఠశాలకు డిజిటల్ అసిస్టెంట్ ను కేటాయించాలని, వారికి అపార్ జనరేషన్ పనిని అప్పగించాలని డిపిఓని ఆదేశించారు. ఆధార్ నోడల్ అధికారి, డిపిఓలు జాయింట్ గా డిజిటల్ అసిస్టెంట్లకు ఏం చేయలేనిది చెప్పాలన్నారు. ప్రతి మండలాన్ని రెండుగా విభజించి ఇద్దరు ఎంఈఓలకు సగం చొప్పున పాఠశాలలను కేటాయిస్తూ సర్క్యులర్ ఇవ్వాలన్నారు. జిల్లాలో 174 ఆధార్ కిట్లు ఉండగా, అందులో 64 మరమ్మతులు చేయాల్సి ఉండడంతో మిగిలిన 110 ఆధార్ కిట్లు సచివాలయాలు, మీ-సేవ, పాస్పోర్ట్ కార్యాలయాల్లో ఉండగా, వాటికి రెండు షిఫ్టుల వారిగా సిబ్బందిని నియమించి అపార్ జనరేషన్ వేగంగా చేయించాలన్నారు. 110 ఆధార్ సెంటర్లకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని, వాటి గురించి ప్రచారం నిర్వహించి అపార్ జనరేషన్ వేగవంతంగా జరిగేలా ఆధార్ నోడల్ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 10,000 అపార్ జనరేషన్ చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలోనూ ప్రొఫైల్ అప్డేషన్ కి ఒకటి, అపార్ ఐడి జనరేషన్ కి ఒక టీంలను, నామినల్ రోల్స్ కోసం ఒక టీంలను ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించి ప్రతి పాఠశాలలోనూ మూడు బృందాలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, ఇవ్వకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. వెనుకబడిన మండలాలు అపార్ జనరేషన్ లో పురోగతి చూపించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు.జిల్లాలో మొత్తం 17,901 మంది డ్రాప్ అవుట్ లు ఉండగా, ఇందుకు సంబంధించిన మొత్తం రిపోర్టును వెంటనే అందజేయాలన్నారు. టీచర్ అటెండెన్స్ రిపోర్ట్, టీచర్ ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ పూర్తిస్థాయిలో ఉండాలని, క్షేత్రస్థాయిలో టీచర్లు సమయానికి పాఠశాలకు రావాలని, విద్యార్థుల అటెండెన్స్ మరింత పెరగాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఈఓ ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజునాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి నాగరాజు, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, ఏపిఈడబ్ల్యూఐడిసి ఈఈ రమణారెడ్డి, డీఈఈ జయరాములు, సీఎంఓ గోపాల్, ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఎం నాగరాజు, ఎంఈఓలు పాల్గొన్నారు.

# సిరి వరంలో గ్రామసభ



ప్రజా భూమి, లేపాక్షి:

మండల పరిధిలోని సిరివరం గ్రామంలో సమస్యల పరిష్కార వేదిక గ్రామసభ కార్యక్రమం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీలమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిరి వరం పంచాయతీ పరిధిలోని తిరుమల దేవరపల్లి, సిరివరం, గోపి దేవరపల్లి గ్రామాలకు చెందిన పలువురు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందులో భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్ల సమస్యలు, గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఐ ప్రమీలమ్మ మాట్లాడుతూ, ఇకపై ప్రతి పంచాయతీ లోనూ సమస్యల పరిష్కార వేదిక గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంగా వేదిక దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు కృషి చేస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను అర్జీల రూపంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేత్రావతి, రెవెన్యూ కార్యాలయ సీనియర్ సహాయకులు వన్నూరప్ప, సర్వేయర్ సుమిత్రమ్మ, నాయకులు ఆవుల రెడ్డి, దత్తాత్రేయ లతోపాటు సిరివరం గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర నిధులతో చేపట్టిన వివిధ రకాల పనులను పూర్తి చేయాలి

## - పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

స్థానిక పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జరుగుతున్న వివిధ రకాల పనులను సత్వరం పూర్తి చేయాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఎంపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జరుగుతున్న వివిధ రకాల పనులను పూర్తి చేయాలని, ప్రజలకు అవసరమైనటువంటి పనులను, ప్రజలు ఇచ్చినటువంటి విన్నపాలను త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రజలు కోరిన పనులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలన్నారు. ఎంపీ నిధులను, ఎంజి ఎన్ఆర్ఈజిఎస్ కన్వర్జెన్సీ సెంట్రల్ ఫండ్, ఇతర నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, బీటీ రోడ్స్, గ్రామీణ సడక్ యోజన క్రింద రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, ఇతర రకాల పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే పనులను పూర్తి చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుందని అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్ఈ పీఆర్ సలీం, పీఆర్ ఈఈ ప్రభాకర్, డిఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## -పంచాయతీల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు, అధికారులకు శిక్షణ కార్యక్రమం



ప్రజాభూమి, రాప్తాడు

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు అధికారులకు శిక్షణ మా కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్రీయ గ్రామ స్వరాజ అభినయ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక ప్రాణాలికల రూపొందిస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలలో మౌలిక వసతులపై ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముఖ్యంగా త్రాగునీరు ,పారిశుద్ధ్యం, విద్య, వైద్యం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపై పర్యవేక్షించాలని సూచించారు 2025- 26 వార్షికానికి పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక ప్రాణాలకుల రూపొందించుకొని గ్రామాలను అభివృద్ధి పనులు నడిపించాలని అన్నారు అదేవిధంగా సి ఐ శ్రీహర్ష మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని భద్రతను పెంపొందించుకోవాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు సూచించారు జన సందోహం ఎక్కువ ఉండే చోట దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దేవాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ వ్యాపార సంస్థలు, హోటల్స్ తదితర పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు వలన నేరాల నియంత్రణ తగ్గించవచ్చునని అన్నారు ప్రజా ప్రతినిధులు సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడు అందించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, సర్పంచులు సాకే తిరుపాల్ ,శీనయ్య, ఉజ్జినప్ప ,నరేష్, శశికళ, లక్ష్మీదేవి ఎంపీటీసీ జాఫర్ రవి పంచాయతీ కార్యదర్శులు , అధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677